# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



ఆదివారం 17, ఆగష్టు 2025 | 16 పేజీలు


## అధికారులందరూ ఆదర్శ గ్రామం వైపే పరుగులు...



సీఎం పర్యటనపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

హెలి ప్యాడ్, సభ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలను, పరిశీలించి ఎమ్మెల్యే, జారే, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు

2వ పేజీలో...



## మున్నేరు వరద పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి

ముంపునకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు

అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్

మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

2 లో..

### కలెక్టర్ అనుదీప్ విజ్ఞప్తి

ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాత వార్త : ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొఒడ్డు, మున్నేరు ఘూట్, గణేష్ నిమర్జన ఘూట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు.





2వ పేజీలో...

## ముకుందా
# ముకుందా కృష్ణా

ఆనందోత్సవాలతో శ్రీ కృష్ణాష్టమి సంబురాలు.

కృష్ణ మందిరాలలో, గోశాలలలో ప్రత్యేక పూజలు.

చిన్నారులకు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలు.

## ఎట్టకేలకు దిగొచ్చిన కాంట్రాక్టర్

వార్త ఎఫెక్ట్



రోడ్డుకు బుర్రలు వేసేందుకు సిద్ధం చేసిన వైనం..

భవిష్యత్తులో వరద ఉధృతి పంట పై రాకుండా చేస్తాం...

నష్టపరిహారం డిఈతో మాట్లాడి ఏర్పాటు చేస్తామంటూ హామీ...

2వ పేజీలో...


## నిర్యాణం



ది 06-08-2025 బుధవారం రోజున

కీ॥ శే॥ బొల్లోజు అయోధ్య చారి గారు

(సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్)

స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

ది. 17-08-2025 ఆదివారం, ఉదయం 9.00 గంటలకు

మణుగూరు కిన్నెర కళ్యాణ మండపం నందు

సంతాప సభ జరుపబడును.. కావున తెలియజేయనైనది..

కీ॥ శే॥ బొల్లోజు అయోధ్య చారి గారు

మరణం : 06-08-2025

ఇట్లు : భారత కమ్యూనిస్టు పార్టీ

పినపాక నియోజకవర్గం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఇష్టబంతి : మధ్యాహ్నం మం॥ 11 గం॥ల నుండి

## మున్నేరు వరద పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ అనుదీప్ విజ్ఞప్తి ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి**

**ముంపునకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు**

**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్**

**మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాత వార్త :** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్డిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులందరూ

# ఆదర్శ గ్రామం వైపే పరుగులు...

**సీఎం పర్యటనపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం**

**హెలి ఫ్యాడ్, సభ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలను, పరిశీలించి ఎమ్మెల్యే , జారే, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు**

చంద్రుగొండ ప్రభాతవార్త జిల్లా అధికారులందరూ ఆదర్శ గ్రామం వైపై పరుగులు పెడుతున్నారు అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అయితేగత రెండు మూడు రోజుల నుండి ప్రతిరోజు మండలంలో పర్యటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అంది స్తూనే ఈనెల 21న సీఎం పర్యటన ప్రోగ్రాం ఏర్పాట్లల లోఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వియా తో చేస్తున్న ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యేక్షి స్తున్నారు అందులోని భాగంగానే శనివారం కూడా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు .లుఆదర్శ గ్రామమైన బెండలపాడు గ్రామంలో అన్ని శాఖల అధికారుల తో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశం వారు నిర్వహించి నారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పటిల్ మాట్లాడుతూ ఆర్!!బి, ఆరోగ్య, అగ్నిమాపక, రెవిన్యూ, పోలీస్, అన్ని శాఖల అధికారులుఅందరూ కలిసి సమన్వయంతో పని చేసి సీఎం పర్యటన నుసక్స



## కథల, కవితల

# పోటీల విజేతలకు పురస్కారాలు

**బాలల కథల పోటీల సంకలనం ఆవిష్కరణ**

**ఖమ్మం, ఆగష్టు 16, ప్రభాత వార్త:** ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్‌లో వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, వురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో వురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. 'మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మపురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. అంతర్జాతీ య స్థాయిలో వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయనున్నామని సునంద తెలిపారు. ప్రతి ఏటా బాలలతో రాయించి పుస్తకాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.
వార్షికోత్సవ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.








# ముకుందా ముకుందా కృష్ణా.

**ఆనందోత్సవాలతో శ్రీ కృష్ణాష్టమి సంబురాలు.**

**కృష్ణ మందిరాలలో , గోశాలలలో ప్రత్యేక పూజలు.**

**చిన్నారులకు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలు.**

**ఉట్టి కొట్టే వేడుకలతో జోష్.**

**ఖమ్మం, కల్చరల్ ఆగష్టు 16 ప్రభాత వార్త:** శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం ఆనందోత్సవాలతో జరిగా యి. శ్రీకృష్ణ మందిరాలలో , గోశాలలలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచా రు. చిన్నారులకు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలు వేసి తల్లి దండ్రులు మురిసిపోయారు. వివిధ కూడళ్లలో ఉట్టి కొట్టే సంబురాలు హోరెత్తాయి. నగరంలోని నర్తకి టాకీస్ రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ మంది రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆల యంలో ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు, ప్రత్యేక కార్యక్రమా లు నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణుని వేషధారణల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గుజరాతి మహిళలు దాండియా నృత్యాలతో అలరించారు. ఉట్టి కొట్టే వేడుకలను ఉత్సాహంగా నిర్వహిం చారు. స్థానిక గొల్లగూడెం, బల్లేపల్లి ప్రాంతాలలో యాదవ సంఘాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, ఉట్టి కొట్టే ఉత్సవాలను వేడుకగా నిర్వహించారు. స్థానిక ప్రకాష్ నగర్ శ్రీకృష్ణ మందిరం,పలు గోశాలలో గోకులాష్టమి వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

"వార్తా " ఎఫెక్ట్

# ఎట్టకేలకు దిగొచ్చిన కాంట్రాక్టర్

*రోడ్డుకు బుర్రలు వేసేందుకు సిద్ధం చేసిన వైనం ...*

*భవిష్యత్తులో వరద ఉధృతి పంట పై రాకుండా చేస్తాం...*

*నష్టపరిహారం డిఈ తో మాట్లాడి ఏర్పాటు చేస్తామంటూ హామీ...*

**చింతకాని ప్రభాతవార్త ఆగస్ట్ 16 :** ఇటువలే కురిసిన భారీ వర్షానికి మండలం లో పాతర్లపాడు లక్షీ ్మపురం రెవెన్యూ మధ్యలో వందలాది ఎకరాలలో ఉన్న నీళ్లు ఎగువ ప్రాంతం నుంచి ఎన్ఎస్పి కెనాల్ బి బి సి కి దిగువకు వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో దిగువ ప్రాంతంలో రామపురం గ్రామానికి చెందిన నిరు పేద రైతులు బంధం నారాయణ, దొడ్డ ఉపేందర్ ,కొండ వెంకట నారాయణ వేసినటువంటి ఐదు ఎకరాల పంట నీటి మునిగిపోయి ఎండి పోయిన సంగతి తెలిసిందే అసలు పాతర్లపాడు నుంచి గోవిందపురం లక్షీ ్మపురం గ్రామాలకు అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వెళ్లేందుకు కొన్ని కోట్ల రూపాయలతో వ్యయం తో నూతన రహదారిని నిర్మించడం జరిగింది ఈ రహదారి నిర్మాణంలో ఎగువ ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలలో నీళ్లు బయటకు వెళ్లేందుకు సదరు కాంట్రాక్టర్ రోడ్డుకు బుర్రలు వేయకపోవడం .. రైతులు ఆ కాంట్రాక్టర్ కి ఎన్నిసార్లు విన్న యించిన పట్టించుకోకపోవడంతో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నిరుపేదల రైతుల వేసిన పంట పొలాలు పూర్తిస్థాయిలో మునిగి ఎండిపోవడంతో లబోదిబోమంటున్నా రైతన్నల గోస పై "వార్త "జాతీయ దినపత్రికలో ఈ నెల 15వ తేదీన "కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం "నిరుపేదల రైతుల బలి ..అనే వార్త కథనమును ప్రచురించిన సంగతి తెలిసిందే దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన కాంట్రాక్టర్ శనివారం సంఘటన స్థలానికి చేరుకొని ఎండిపోయిన పత్తి పంటలను పరిశీలించి ఎక్కడ నీళ్లు అక్కడే బయటకు పోయేందుకు నూతనంగా నిర్మించిన రహదారిపై బుర్రలను ఏర్పాటు చేయడం జరిగిందనీ వారు తెలిపారు అంతేకాకుండా రేపు భవిష్యత్తులో మీ పంట పొలాలపై వరద నీరు రాకుండా బయటికి వెళ్లేందుకు వీలుగా రోడ్డుకి అవసరమైన చోటల్లా అదనంగా బుర్రలు వేస్తామని సదరు కాంట్రాక్టర్ చెప్పడం విశేషం..(అదేవిధంగా ఇప్పుడు నీటి మునిగి ఎండిపోయిన పత్తి పంట నష్టపరిహారం చెల్లించాలని రైతుల పట్టుబట్టడంతో నాపై అధికారులు డి.ఇ తో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రైతులు తెలిపారు

# తక్షణమే పగిడేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలి..

## మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి



*కొణిజర్ల ఆగస్టు 16 ప్రభాత వార్త:*
మండలంలోని తీగల బంజర పగిడేరు,అంజనాపురం నిమ్మ వాగులు బ్రిడ్జిపై వరద నీటితో ఉదృతంగా ప్రవహిస్తున్న సమాచారాన్ని అందుకున్న వైరా మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి శనివారం వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు.ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని పగిడేరు వాగు మరియు నిమ్మ వాగులు లప్రవాహాల వల్ల ప్రతి సంవత్సరం కూడా బ్రిడ్జి పైకి నీరు చేరి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు.వరద ఉధృతి కారణంగా గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని సుమారుగా 15 గ్రామాలప్రజలు రవాణా సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ఈ వరద కారణంగా ప్రజలు వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న వారు ఆ ప్రాంతంలోని ప్రజలకు ఫోన్లు చేసే సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సంబంధిత వైద్య అధికారులతో మాట్లాడి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.ప్రతి వర్షాకాలంలో ఈ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని బ్రిడ్జి నిర్మించాలని అధికారులను కోరారు.రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువల్ల పునరావాస కేంద్రాలను ముందుగానే ఏర్పాటు చేయాలని వారు సూచించారు.గత మూడు నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వైరా ప్రాంత ప్రజలపై ఈ ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తుందని చెప్పారు.సమస్య వచ్చిన తర్వాత తెలుసుకోవడం తప్ప దానివల్ల ప్రజలకు మేలు జరగదని ప్రభుత్వం తక్షణమే ఈ ప్రాంత ప్రజల సమస్యను పరిష్కరించి వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కిలారు మాధవరావు పలువురు టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# వర్షానికి పొంగి ప్రవహిస్తున్న పగిడేరు నిమ్మ వాగులు

## .15 గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు..





*కొణిజర్ల ఆగస్టు 16 ప్రభాత వార్త:*
ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తీగల బంజర పగిడేరు అంజనాపురం నిమ్మ వాగులు శనివారం వరద ఉధృతికి బ్రిడ్జి పైకి నీరు చేరి పొంగి ప్రవహించాయి.దీంతోపల్లిపాడు నుండి ఏన్కూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులు రాకపోకలు బందు కావడంతో జనజీవనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సుమారుగా 15 గ్రామాలకు పైగా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకోవటంతో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.వైరా రిజర్వాయర్ కు భారీ స్థాయిలో నీరు చేరటంతో నీటిమట్టం పెరగటంతో వరద ఉధృతి పై భాగంలో కురిసినటువంటి వర్షాలకు వంతెనల పైకి నీరు చేరి తీవ్రంగా వరద ఉధృతి ప్రవహించటంతో రాకపోకలు నిలిచిపోయాయి.అనేక సంవత్సరాలుగా వర్షాకాల సీజన్లో ఈ వంతెనల పైకి నీరు చేరి జనజీవనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకున్న పరిస్థితులు కనిపించలేదు.ఈ వర్షాకాల సీజన్లో కూడా వరద ఉధృతితో వంతెనలపైకి నీరు చేరటంతో ప్రమాదంలో ఉన్నటువంటి వంతెనలు కొట్టుకుపోతాయని ఆందోళనలో ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే వంతెనల పైన నూతన బ్రిడ్జిలు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# 18న జిల్లాకు రెజంగ్ల రాజ్ కలశ యాత్ర



*పెద్దపల్లి, ప్రభాతవార్త.*
ఈ నెల 18న రెజంగ్ల రజ్ కలశ యాత్ర పెద్దపల్లి జిల్లాకు రానుందని అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మడబోయిన ఒదెల యాదవ్ తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ అధ్యక్షతన యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కమిటీ దేశవ్యాప్తంగా రెజంగ్ల రజ్ కలశ యాత్ర ఏప్రిల్ 13న బీహార్లో ప్రారంభమై వివిధ రాష్ట్రాలలో కొనసాగిస్తూ ఈనెల 9న తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించడం జరిగిందన్నారు. ఈ యాత్ర 18న సోమవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి జిల్లాలో ప్రవేశించి 11 గంటలకు పెద్దపల్లి జెండా చౌరస్తా నుండి యాత్రగా పెద్దపల్లి బస్టాండ్ వరకు కొనసాగుతుందని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవ కుల బాంధవులు అందరూ పెద్దపల్లి జెండా చౌరస్తా చేరుకొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు రాజం మహంత కృష్ణ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు.

## ఓసిపి 5లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*
సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో ఇన్‌ఛార్జి జీఎం చిలక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం జరిగింది. మల్టీడిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు, వాటి పని తీరు గురించి వివరించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించుటకు ప్రణాళికల గురించి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని సాధించేందుకు తీసుకోవాల్సిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులందరిచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.




## పురుగుమందు తాగి మహిళ మృతి అనాధలైన నలుగురు పిల్లలు

*పినపాక,ప్రభాత వార్త,ఆగష్టు 16.*
క్షనికావేశంలో పురుగుమందు తాగి మహిళ మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది.ఇ బయ్యారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లారం గ్రామానికి చెందిన కుంజా సమక్క అనే వివాహిత గురువారం పురుగుమందు సేవించి ఆత్మహత్య యత్నం చేసుకుంది.గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవల నిమిత్తం భద్రాచలం ఏరియా హాస్పిటల్ లకు తరలించారు.చికిత్స పొందుతూ సమ్మక్క శనివారం మృతి చెందింది అని తెలిపారు. మృతురాలి భర్త గత 5 సంవత్సరాల క్రితం చనిపోయడు. మృతురాలికి ముగ్గురు నలుగురు పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో నలుగురు పిల్లలు అనాధలు అయ్యారు.ఘటన పైకేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెద్దాపూర్ లో నిరుపేద కుటుంబానికి చేయూత



*జూలపల్లి,ప్రభాతవార్త:*
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మామిడిపల్లి వినోద ఇంటి పైకప్పు సరిగ్గా లేకుండా ఇల్లు శిథిలావస్థలో ఉండి వర్షాలకు ఇబ్బంది పడుతూ,నిలువ నీడ లేక సతమతమవుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న రఘువీర్ సింగ్ శనివారం నేనున్న స్వచ్ఛంద సేవ సేవా సంస్థ సభ్యుల ద్వారా తాటిపత్రిని అందించి ఆ పేదింటి ఆడబిడ్డకు అండగా ఉంటామని తెలియజేయడమే కాకుండా, వారికి ఉండటానికి నూతన ఇంటిని మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూరెల్ల గంగయ్య గౌడ్,నాయకులు తొగరు శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్,కళ్ళెపల్లి అంజయ్య,మద్దెల నరేష్,దాడి నాగరాజు,ఆషాడపు స్కైలాబ్,పల్లె సురేష్ గౌడ్,పులిపాక రమేష్, మామిడిపల్లి విజయ్,వడ్లూరి తిరుపతి తో పాటు నేనున్న స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ I పర్సనల్ మేనేజర్‌కు వినతి



*గోదావరిఖని, ప్రభాతవార్త.*
సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్‌కు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్ మాట్లాడుతూ మెడికల్ బోర్డు దరఖాస్తు దారుల వారసులకు కారుణ్య నియామక ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డులో జరిగిన అవకతవకలను సరిచేసి అనారోగ్యంతో ఉన్న వాళ్లను అన్‌పిట్ చేయాలని డిమాండ్ చేశారు. 55 మంది కార్మికులు దీర్ఘకాలిక జబ్బులతో కంపెనీ హాస్పిటల్‌లో వైద్యం తీసుకుంటూ నిత్యం మందులతో జీవితం గడుపుతున్నారని 31.7.2025న మెడికల్ బోర్డుకు హాజరైన వారిలో 5 గురిని అన్ఫిట్ చేసి మిగిలిన వారిని తిరస్కరించారని అన్నారు. బోర్డు ఫిట్ చేసిన వారిలో తీవ్ర గుండె జబ్బులు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు,పక్షవాతం తదితర అనేక రక్కాలైన జబ్బులతో విధులకు హాజరుకాలేని కార్మికులను సహితం విధులకు హాజరు కావాలని చెప్పడం అసహజమైనదని, మానవత్వానికి వ్యతిరేకమైనదన్నారు. జబ్బులతో బాధపడేవారు విధులకు గైర్హాజరు అయ్యే వృద్ధుల కన్నా నవ యువక్కులైన వారి వారసులకు ఉద్యోగం ఇస్తే ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి అవకాశం ఉంటుందని కంపెనీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటే యాజమాన్యం ఇందుకు పూనుకునేదని వారు అన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్లో నాట్లు వేస్తూ సిపిఎం నిరసన

సారపాక ప్రభాతవార్త :

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సారపాక మెయిన్ సెంటర్ నుండి ఐరవెండి మణుగూరు పోయే రోడ్డు చాలా దారుణంగా ఉండటం వల్ల గోతులు పడి వాహనం దారులకు మోటార్ సైకిల్ కి ప్రజలకి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో సిపియం పార్టీ నాయకులు శనివారం వినూత్న చేపట్టారు. రోడ్లపై వరి నాట్లు వేస్తూ తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా కళ్ల తెరవాలని,ప్రజల ప్రాణాల్ని కాపాడాలని,గత పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకి ఆ రోడ్డు పూర్తిగా దెబ్బతిని పోయిందని అధికారుల దృష్టి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోతుందని,ఆందోళన నిరసనలు తెలియజేయడం వల్ల అధికారులు భద్రాచలం నుండి మట్టి తీసుకొచ్చి ఆ గోతులలో పోయటం వల్ల బురద మయమై ఆ బురదలో ప్రజలు పడుతున్న ఇబ్బంది చూడలేని పరిస్థితి దాపురించిందని వాపోయారు. చుట్టుపక్కల ఉన్న



ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారని, ఏ రాత్రిపూట ఏ లారీయో ఏ బస్సు కిందపడే పరిస్థితి దాపురించిందని పలికి కొట్టి పరిస్థితి ఉంది చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారని, తక్షణమే ఈ రోడ్డుకి మరమ్మతులు చేయాలని బీటీ రోడ్డు వేయాలని మరి తాత్కాలికంగా చేసిన ఫలితం ఉండదని ఈ సందర్భంగా అధికారులకు తెలియజే సారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, అబిదా, కొవ్వలూరి నాగమణి, సరూప, ఐశ్వర్య, బోళ్ళ ధర్మ, నరసింహారావు, జంపన్న, తత్తరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ కాలనీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఎంబీసీ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్.ఐ పండగా తిరుపతిరావు యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు జెట్టి రామకృష్ణ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 350 మంది అన్న మహాప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ యాదవ సంఘం



యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అభివృద్ధి పథకాలు

**- రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ కళ్యాణ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

ఆళ్లపల్లి 16 ఆగష్టు ప్రభాతవార్త:

మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటనలో భాగంగా ఇందిరమ్మ రాజ్యంలో





పేదల గ్రామాలలో బురదమయంతో ఉన్న రహదారులలో సిసిరోడ్లు వేయడంతో రాయిపాడు, ముత్తాపురం, జిన్నెలగూడెం, మైలారం గ్రామాలలో సిసి రోడ్ల ప్రారంభోత్స వాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో రైతు వేదికలో స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు కళ్యాణలక్ష్మి సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు నిర్వహించుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఇందిరమ్మ ప్రభుత్వం నిరుపేద ప్రజల పక్షానే ఉంటుందని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి పథకాలు దేశంలోనే దిక్సూచి అని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు నా అమలు చేస్తున్న ప్రభుత్వమే ఇందిరమ్మ ప్రభుత్వమని మునుపెన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇల్లుకి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునేలా చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత ఒక సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని మండలంలో 549 రేషన్ కార్డులు కొత్తగా లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని నిరుపేదలు ఎవరు కూడా ఆకలితో అలమటించకూడదని రేషన్ కార్డు పై ఒక్కరికి ఆరు కేజీల సన్నబియ్యం అందిస్తుందని ఇది మన ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. మండలంలో 19 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 192204 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని అనారోగ్యంతో వైద్యశాలల్లో చికిత్స పొంది లక్షల రూపాయలు ఖర్చుపెట్టినటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశామని మన మండలానికి సంబంధించినవి అనేక సమస్యలు కూడా ఉన్నాయని ఏ సమస్యలు ఏ గ్రామంలో ఉన్నాయో కూడా నాకు తెలుసునని ఎవరు అధైర్యపడవద్దని మీ గ్రామాలలో సమస్యలు ఒక్కొక్కటిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చేయిస్తానని వారన్నారు.ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని టెండర్లు వేయగానే డబల్ రోడ్డు పనులు జరుగుతాయని మండల కేంద్రం నుండి వెంకటాపురం సింగారం వరకు బిటి రోడ్డు మంజూరు అవగా అక్కడ ఫారెస్ట్ ఇబ్బందులతో ఆగినటువంటి రోడ్లకు మళ్లీ పనులు మొదలుపెట్టే విధంగా చేపిస్తానని మర్కోడు నుంచి అడవిరామారం వరకు ఉన్న రహదారి కూడా బీటి రోడ్డు ఏర్పాటు చేపిస్తానని మర్కోడు నుండి రేగళ్ల వరకు మధ్యలో ఉన్న ఓ.ఎల్ఎఫ్ అడవి ఉండటం వలన ఫారెస్ట్ ఇబ్బందులతో డబల్ రోడ్డు ఆగిపోయిందని అది కూడా ఏర్పాటు చేపించే విధంగా చూస్తానని మండల కేంద్రం నుండి మామకన్ను గుండాల పోయే మార్గమధ్యలో బ్రిడ్జి మరమ్మత్తులు ఆగిపోయాయని ఈ వర్షాకాలం అయిపోగానే అవి కూడా పనులు మొదలు పెట్టే విధంగా చేస్తానని నేను పూర్తి హామీ ఇస్తున్నానని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేపిస్తామని మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులు పూర్తి చేసుకోవాలని నాలుగో విడతలుగా మీ అకౌంట్లో డబ్బులు మంజూరు అవుతాయని వారన్నారు. మన ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఇటువంటి పథకాలు మన ఇందిరామరాజ్యంలోనే తప్ప దేశంలో కూడా ఎక్కడ ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయ లేదని అన్నారు. మహిళలందరూ గ్రామ పెద్దలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ పి ఆర్ డి ఒ రామనాథం పి ఆర్ ఏ ఈ వినీత్ ఎంఈఓ శాంతారావు వైద్యశాల డాక్టర్ సంఘమిత్ర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనరసయ్య ఎక్స్ ఎంపీపీ పెండగట్ల పాపారావు ఎక్స్ ఎంపీపీ పడిగే సమ్మయ్య బోన మండల నాయకులు వాసం శ్రీకాంత్ భూర్గ రవి భరత్ రాము కార్యకర్తలు వివిధ

## రహదారుల దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు వైయస్ భవన్ లో ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం రహదారులు మృత్యు కూపాలుగా మారుతున్నాయని, ప్రతిరోజు ఏదో ఒకచోట ప్రమాదం జరుగుతుందని విమర్శించారు. ప్రభుత్వానికి ఇసుక ర్యాంపులు నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ రహదారులు బాగు చేయడం మీద లేదని అన్నారు. ఇసుక రాంపుల్ ద్వారా జిల్లా పరిషత్తులకు జమ అయ్యే జనరల్ ఫండ్ ఏమవుతుందో తెలియటం లేదని కనీసం వాటిని అయినా రోడ్ల కోసం ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. 2015 తెలంగాణ రాష్ట్ర ఇసుక మైనింగ్ నియమాల్ని ర్యాంపు నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోకుండా ఇసుక అక్రమ మైనింగ్ చేస్తున్న ప్రభుత్వ స్పందించడం లేదు అని విమర్శించారు. ఏజెన్సీ చట్టాలు,నదీ పరివాహక ప్రాంత చట్టాలు, భూగర్భ జల చట్టాలు ఏమాత్రం అమలు జరగట్లేదు అన్నారు. ఈ రహదారుల మీద ప్రమాదాల వల్ల జరిగిన మరణాలు ప్రభుత్వం చేసిన హత్యల కింద భావించాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రహదారులు బాగు చేయాలని కోరారు.సిపిఎం ప్రజా ప్రతినిధులు ఉన్నప్పుడు రోడ్లు ఎప్పుడు ఇలా లేవని, ఇప్పుడు ప్రజల గురించి ఆలోచించే వారే లేరని ఆయన అన్నారు. రహదారుల మీద ప్రభుత్వం స్పందించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరింతగా సమరశీల పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొరస చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, ఖాదర్ బాబు,మండల కమిటీ సభ్యులు గోవర్ధన్, ఎండి బేగ్, సర్నియ ప్రసాద్, కారం బజార్, మహేంద్ర సింహ, సకినాల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఎస్సైగా రాజశేఖర్ బాధ్యతలు..

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం ఎస్సైగా రాజశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఎస్సైగా దుమ్ముగూడెం మండలంలో పనిచేసిన వెంకటప్పయ్యకు సీఐగా పదోన్నతి లభించడంతో ఆయన స్థానంలో ములకలపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ ను దుమ్ముగూడెం మండలానికి పోలీస్ ఉన్నతాధికారులు బదిలీ చేశారు దీంతో ఆయన శనివారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు తెలంగాణ పోలీస్ శాఖలో 2020 బ్యాచ్ కి చెందిన రాజశేఖర్ గతంలో గుండాల, ములకలపల్లి లో ఎస్సైగా విధులు నిర్వహించారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**- కల్లూరు ఎస్సై హరిత**

కల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:



గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరిగా ఆన్లైన్లో తీసుకోవాలని కల్లూరు ఎస్సై హరిత ఉత్సవ కమిటీలను కోరారు. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో త్వరలో వినాయక ఉత్సవాలను నిర్వహించబోతున్నట్లు అలాంటివారు ఆన్లైన్లో అనుమతులు తీసుకొని ఉండాలని, మైకు ధ్వని తక్కువగా ఉండాలని, నిర్ణయిత సమయంలో నిమజ్జనాలు చేయాలని, తప్పనిసరిగా రాత్రికాల సమయంలో ప్రతిరోజు ఒక్కరు మండపాలలో ఉండాలని వారు గణేష్ ఉత్సవ కమిటీలకు తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారము ఉత్సవాలను భక్తులు క్రమశిక్షణ పద్ధతిలో జరుపుకొని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడుచుకోవాలని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

**- డివిజన్ పరిధిలోని వినాయక మండపల కమిటీ వారికి దిశా నిర్దేశలు జారీ**

**- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు కోత్తగూడెం డివిజన్ పరిధిలో ఉన్నటువంటి వినాయక మండపల కమిటీ వారిని శనివారం కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు స్టేషన్‌లో ఆహ్వానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ....ఈ 27 న వినాయక చవితి పండగ ఉన్నందున ముందస్తుగా వాడ వాడలో పెట్టె వినాయకుడి మండలను, మండపం పెట్టడనికి తీసుకోవాల్సిన తాగు జాగ్రత్తలు, అనుమతులను, మండపల వద్ద పాటించే నియమ నిబంధాలను కమిటీ వారికీ తెలియచేసారు. మండపాలు రోడ్ ఆక్రమించి పెట్టవద్దని, మండపాల వద్ద సౌండ్ ని పూజ సమయం లో మాత్రమే తక్కువ శబ్దం వచ్చే విదంగా చూడాలి.మండపల వద్ద డి జె సౌండ్ సిస్టం,గనీ మద్యం సేవించడం గని,మండపల వద్ద ఎటువంటి అల్లర్లు జరిగిన, అవంచినియా సంఘటనలు జరిగిన కమిటీ వారిదే పూర్తి బాధ్యత వహించాలి.వారి పై చట్ట పరమైన చర్యలు కూడా తీసుకోవాల్సి వుంటుంది. వినాయకుడి ఊరేగింపు లో మద్యం సేవించి డి జె సౌండ్ బాక్స్ లతో నృత్యాలు చేస్తూ ట్రాఫిక్ నియమ నిభందనాలు పాటించక పోయిన కమిటీ బాధ్యత వహించాలి. మండపాల వద్ద ఎవరో ఒకరు ఉండాలి ఫైర్ యాక్సిడెంట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. భక్తి శ్రద్దలతో నవరాత్రులు జరుపకోవాలి.ముందస్తుగా ఏ రోజు నిమజ్జనం చేస్తారో తెలియజేయాలి. దాని వాళ్ళ నిమజ్జనం ప్రాంతం లో సరైన బందోబస్త్ నిర్వహించడం జరుగుతుంది.ఏదేని గొడవ జరిగే అవకాశం ఉంటే డయల్ 100 కి కాల్ చేయండి. గొడవలు జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలి.నిమజ్జనం రోజున క్రాకర్స్ ని ఉపయోగించారాదు. దాని వాళ్ళ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అలా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాము.ఈ కార్యక్రమం లో 1 వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ , చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. వి. వెంకటేశ్వర్లు, ఎస్ ఐ రమణారెడ్డి, ఎస్సై రవి, ఎస్ఐ రాకేష్, ఎస్ఐ విజయ, ఎస్ ఐ బేగ్ పాల్గొన్నారు.

# అహలే సున్నత్ జమాత్ (ఏయస్‌జే) నూతన కార్యవర్గం ఎన్నిక..

**- ఛైర్మన్ గా యం.ఏ.రజాక్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ కరీం ఎన్నిక..**





కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

అహలే సున్నత్వల్ జామాత్ (ఏ.యస్.జే.)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన ఛైర్మన్ గా యం.ఏ.రజాక్, జిల్లా అధ్యక్షుడు గా షేక్ అబ్దుల్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, షేక్ యఖుబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ హుస్సేన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ యూసఫ్, షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ యాఖుబ్, కోశాధికారి గా సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమ్మద్ షమీ, జిల్లా అధికార ప్రతినిధి గా అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గా మహమ్మద్ దావూద్, ఉపాధ్యక్షులు గా మహమ్మద్ షఫి, మహమ్మద్ అస్లాం, చుంచూపల్లి మండల అధ్యక్షుడుగా మహమ్మద్ షకీల్, జిల్లా కమిటీ సభ్యులుగా మహమ్మద్ అక్తర్ పాషా, షేక్ నయీామ్ ఛీస్తీ, సెక్రటరీ జనరల్ గా మహమ్మద్ మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ అలీం ఉద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఒక ఏడాది పాటు పదవి బాధ్యతల్లో ఉంటుందని ఏ.యస్.జే. ఛైర్మన్ యం.ఏ.రజాక్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సమాజం అభ్యున్నతికి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి ఏ.యస్.జే. పని చేస్తుందని రజాక్ తెలియచేశారు.

# ఏరియాలో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశం




రుద్రంపూర్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలో ఉదయం జే.వి.ఆర్ సి.హెచ్.పి లోని ఉద్యోగులకు, సాయంత్రం జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... 12.08.2025 నుండి 14.08.2025 వరకు, 16.08.2025 నుంచి 18.08.2025 వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా శనివారం జే.వి.ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు సాయంత్రం జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, జిఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదామన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటుఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం(పర్సనల్)జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఈ ఎం) కే. సోమశేఖర్ రావు, సీనియర్ పిఓ ఎం.మురళి, ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్ నాగభూషణం, వివిధ విభాగాల అధిపతులు, ఇతర ఉద్యోగులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌కు మంత్రి ప్రశంసలు



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్ ఎం.మురళికి స్వయంగా రాష్ట్ర మంత్రి తుమ్మల ప్రశంసా పత్రాన్ని అందించారు. బాధ్యతయుత విధి నిర్వహణ, కృషి, ఉన్నతాధికారుల ప్రశంసలు ఖచ్చితంగా లభిస్తాయని నిరూపించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అట్టహాసంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కానిస్టేబుల్ మురళి మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదే విధంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నందుకు పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:





పట్టణపరిధిలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు తమ ఇంటి లోగిలలో శ్రీకృష్ణ పాదముద్రలు తమ ఇంటిలోకి వచ్చేలా రంగవల్లులను తీర్చిదిద్ది శ్రీకృష్ణ భగవానునికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే చిన్నారులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణతో అలరించారు.

# జానకిపురం గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- పూజా కార్యక్రమంలో డిఎస్పి అబ్దుల్ రెహమాన్**



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 16(ప్రభాతవార్త):

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకను శనివారం ఘనంగా గ్రామస్తులు జరిపారు.అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురం గ్రామంలో కొలువైవున్న కోదండ రామాలయానికి భక్తులు ఉదయాన్నే మంగళతోరణాలు అలంకరించారు. మేళ తాళల వాయిద్యాలు ధ్వనులుతో.. భక్తిశ్రద్ధలతో.. స్వామికి పూజలు చేసి. అభిషేకాలు, అర్చన పూజా కార్యక్రమాలు చేశారు. కృష్ణాష్టమి కార్యక్రమంలో గ్రామంలోని యాదవ సోదరులు అధికసంఖ్యలో పాల్గొని. గోపూజ, గోత్ర నామ పూజలు చేశారు. సాంప్రదాయ నృత్యాలతో స్వామిని గ్రామంలో ఊరేగించి. గ్రామ సేవలో పాత్రులయ్యారు. సంధ్యాసమయంలో శ్రీకృష్ణ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు భక్తులకు మహా అన్నదానం చేశారు.శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో డిఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పెద్దలు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎస్సై చంద్రశేఖర్ లను సన్మానించి.తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం గ్రామంలోని యువకులు పిల్లలు పెద్దలు ఆనందోత్సాహాలతో,ఆట పాటల సందడిలతో కేరింతలు కొడుతూ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోయాదవ పెద్దలు, యాకయ్య, కట్ట శివ, కర్రి మల్లయ్య, మణికల సోమయ్య, ప్రసాద్, సత్యం, రాంబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, శంకర్, శివ, గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు ఉన్నారు.





# పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుక,....

**- హాజరైన నాగ సీతారాములు, రమేష్ రాథోడ్,**

పాల్వంచ టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్‌రాథోడ్‌లు పాల్గొని కృష్ణుడి విగ్రహ ప్రతిమకు పూజలు చేశారు, మహిళలు యువకులు ఉత్సాహంగా హాజరు అయ్యారు, ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర యువజన సెక్రటరీ వల్లపు యాకయ్య యాదవ్, జిల్లా సెక్రటరీ



కుక్కల సాంబయ్య, మారుతి శ్రీనివాస్, ఆమడగాని జయ ప్రకాష్, బొబ్బల వెంకట్, అనుదిప్ యాదవ్ ఆర్గనైజర్, జల్లారాపు చందు, చంటి యాదవ మండల ప్రెసిడెంట్ మార్గం అంకయ్య యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ఇట్టేబోయిన రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు మన్నెం రాంబాబు, ఎర్రగడ్డ ప్రభాకర్, పసల రాంబాబు, మారుతి నవీన్, పెరుగు ప్రశాంత్, పోతురాజు పవన్, చీమల కుమారస్వామి, రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, భరత్ రాజ్, ఎర్రగడ్డ కృష్ణం రాజు, సోమబోయిన రమేష్, గుండాల నాగరాజు, దాసరి రమేష్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, గుండాల వెంకట నారాయణ, మార్గం పవన్ కుమార్, పెరుగు యస్వంత్. చల్లా లింగయ్య, ముంతా బుచ్చయ్య, దర్గయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదల జీవితాల్లో వెలుగు

**- పోడుపట్టాదారులకు ప్రోత్సాహం**

**- 90 శాతం సబ్సిడీతో యూనిట్లు మంజూరు**

**- ఎమ్మెల్యే జారే**

చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలంలో శనివారం 30 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చంద్రుగొండ రైతువేదిక నందు పంపిణీ జారే ఆదినారాయణ అందజేసినారు ... ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వం తీసుకున్న శర్ధ సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఆన్నారు అలాగే ఎవరు అనారోగ్యంతో ఉన్న వారి వారి సంబంధించిన ఊర్లో ఉన్న మండల నాయకులు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారి ఆస్పటల్ నందు చికిత్స తీసుకున్నా బిల్లులతో నా దగ్గరకు ఇచ్చిన వెంటనే నేను వాటిని సచివాలయానికి స్వయంగా తీసుకువెళ్లి దగ్గరుండి వాటిని అక్కడ ఇచ్చే బాధ్యత నాది అంటూ వారికి ఎంతో కొంత ఆర్థిక సాయం ఈ ప్రజా ప్రభుత్వం ద్వారా అండగా ఉంటుంది కావున ఈ సందర్భంగా 30 మంది లబ్ధిదారులకు దిలీళినీ చెక్కుల రూపంలో 8,89,500 రూపాయలను అందజేయడం జరిగింది.. అని తెలిపారు అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలోని పోడు పట్టా కలిగిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహంతో గొప్ప అవకాశం కల్పించింది అన్నారు 90 శాతం సబ్సిడీతో మేకలు గొర్రెలు పందులు కోళ్లు వివిధ యూనిట్ల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు ఇది నిరంతర ప్రక్రియ సోమవారం నుండి మండల వెటర్నరీ డాక్టర్ కానీ మీ ఊర్లో ఉన్న వెటర్నరీ డాక్టర్ గాని ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు అందుకుగాను పోడుపట్ట జిరాక్స్ ఆధార్ కార్డ్ జిరాక్స్ కుల ధ్రువీకరణ మరియు బ్యాంక్ బుక్ జిరాక్స్ అందజేస్తే



సరిపోతుంది అన్నారు చంద్రుగొండ మండలంలోని.... పోకలగూడెం, గుర్రాయి గూడెం, తుంగారం, ఈ గ్రామాల వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు అదేవిధంగా దమ్మపేట మండలంలో.... అక్కంపాలెం జానకి నగరం పాలరాతి గూడెం పట్వారి గూడెం నాగుపల్లి పెద్ద గొల్లగూడెం గణేష్ పాడు అక్కినేయపల్లి అట్లనే. అశ్వరావుపేట మండలంలో.... తిరుమల కుంట దురదపాడు నందిపాడు బత్సవాయిగూడెం కావడి గుండ్ల అన్నాయిగూడెం అనంతరం వేదాంతపురం జమ్మి గూడెం మద్ది కొండ .. అలాగే ములకలపల్లి మండలంలో.... అన్నారం పూసుగూడెం మాదారం కమలాపురం జగన్నాథపురం మూకమామిడి పొక్కలపల్లి తిమ్మపేట రాజన్న గూడెం ఈ గ్రామాల వారే మాత్రమే ఆఫ్లైన్ ద్వారా మీ దగ్గరలో ఉన్న మండల వెట్టినరీ డాక్టర్ కానీ మీ ఊర్లకు వచ్చే వెటర్నరీ డాక్టర్లకు అందచేస్తే ఈ నెలాఖరులోపే యూనిట్లను అందజేయడం జరుగుతుంది అని తెలిపారు ఇదే విధంగా ఈ 18 నెలల పదవీకాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మూడు కోట్ల 75 లక్షలకిపైగా రూపాయలు అందజేయడం జరిగిందన్నారు ఎన్ ఆర్ జి ఎస్ కొన్ని కోట్ల రూపాయల వీధులతో పాఠశాల మరమ్మతులు సిసి రోడ్లు డ్రైనేజీలు డ్రింకింగ్ వాటర్ గాను నిధుల ద్వారా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొజ్జ నాయక్ అంకిరెడ్డి కృష్ణారెడ్డి నల్లమోతు రమణారావు సారేపల్లి శేఖర్ విజయ్ కేసబోయిన నరసహరావు తుమ్మలపల్లి సురేష్ సంక శంకర్ బోగినబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులకు పోలీస్ అనుమతులు తప్పనిసరి

**- సీఐ బత్తుల సత్యనారాయణ**

ఆళ్లపల్లి 16 అగష్టు ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గ్రామాలలో గణేష్ నవరాత్రులు జరుపుకునే భక్తులు మండపాలు ఏర్పాటు కోసం స్థానిక ఠాణాలో దరఖాస్తు చేసుకోవాలని సిఐ బత్తుల సత్యనారాయణ ఎస్సై సోమేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26 నుండి గణేష్ నవరాత్రులు జరగనున్నాయి కాబట్టి గ్రామాలలో జరుపుకునే నవరాత్రులుకు గణేష్ మండపాలు ఏర్పాటు కోసం పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఈ గణేష్ నవరాత్రులకు డీజేలకు అనుమతి



లేదని కావున గణేష్ మండపాల నిర్వాహకులు కమిటీ సభ్యులు పోలీసు వారికి సహకరించి భక్తిశ్రద్ధలతో నవరాత్రులు జరుపుకోవాలని గణేష్ ఆలయ కమిటీ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు గణేష్ ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చంద్రుగొండ ప్రభాతవార్త :

మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న దేవాలయాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి మంగళ తోరణాలు అలంకరించి, మేళా తాళల నడుమ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. రావికంపాడు రేపల్లెవాడ గ్రామలలోని యాదవ సోదరులు, పూజ కార్యక్రమాలలో పాల్గొని, గోపూజ, గోత్ర నామ పూజలు నిర్వహించారు. మేళతాలాలతో, సంప్రదాయ నృత్యాలతో స్వామి ని ఊరేగించి, గ్రామ సేవ నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆనంధోత్సాహలతో.. ఆట



పాటలతో ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కృష్ణాష్టమి పూజలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



కృష్ణాష్టమి సందర్భంగా పాత పాల్వంచ గడియకట్టలో కోసూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులుపాల్గొని పూజలు చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా పాత పాల్వంచ గడియకట్టలోని వ్యాపారస్తులు కోసూరి సాంబశివరావు గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణుడికి అభిషేకాలు, 108 వంటలతో మహానైవేద్యం, ఉట్టి కొట్టడం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజా నిర్వాహకులు కోసూరి కిరణ్, కోసూరి మోహన కృష్ణ, గ్రామస్తులు వంగా రమేష్, మసనం శరత్, మల్లేష్, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతుల పూజలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ ,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శనివారం కొత్వాల సతీమణి విమలాదేవి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, చింత నాగరాజు, పులి సత్యనారాయణ, జగన్నాథం అజిత్, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన బైక్ చోరులు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:


ఇటీవల జరుగుతున్న ద్విచక్రవాహనాల చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను లక్ష్మీదేవిపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రమణారెడ్డి తన సిబ్బందితో శనివారం మద్యాహ్నం లక్ష్మీదేవిపల్లి రైతు వేదిక వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. బొమ్మనపల్లి వైపు నుంచి ఇద్దరు వ్యక్తులు అనుమానితంగా ఒకరు టీవీఎస్ బండిపై, మరొక వ్యక్తి బజాజ్ పల్సర్ బండిపై వస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా గమనించిన సిబ్బంది పట్టుకున్నారు. ఆరిని విచారించగా వారు న్యూ గొల్లగూడెంకు చెందిన భీమవరపు యువరాజ్, హేమచంద్రాపురం గ్రామానికి చెందిన కంచర్ల అరవింద్‌రెడ్డిలు అని తెలిపారు. వీరిద్దరూ కలిసి కారుకొండ రామవరంలో టీవీఎస్ ఎక్సెల్‌ని దొంగలించి అమ్మేందుకు పాల్వంచకు పోతుండగా పట్టుబడినట్లు తెలిపారు., వీటి విలువ రూ.1.80 లక్షలు ఉంటుంది.

# ఐఐటి హైదరాబాద్ - డెస్ట్రోసొల్యూషన్స్ భాగస్వామ్యం

## - భారతీయ రోడ్లకు సురక్షిత, ఆధునిక డ్రైవింగ్ సాంకేతికతల నూతన యుగం

## - డెస్ట్రో సొల్యూషన్ రూపకర్త ఖమ్మం జిల్లా వాసి కొత్తపల్లి కార్తీక్





ముదిగొండ ప్రభాతవార్త ఆగస్టు 10:

ఆటోమొబైల్ భద్రత, ఆధునిక డ్రైవింగ్ సాంకేతికతలు, మరియు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన వాహన సిస్టమ్‌ల అభివృద్ధి లక్ష్యంగా ఐఐటి హైదరాబాద్ మరియు 2024లో స్థాపించబడిన డెస్ట్రోసొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒక ముఖ్యమైన భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. ఈ సంస్థ స్థాపకుడు కార్తీక్ కొత్తపల్లి (తండ్రి శ్రీ కనకయ్య, తల్లి శ్రీమతి పద్మజా, గోవిందాపురం గ్రామం, ఖమ్మం జిల్లా), వాహన సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వాహనాలు, మరియు వాహనాల మధ్య కమ్యూనికేషన్ (వి2ఎక్స్) రంగాలలో ప్రావీణ్యం సాధించింది. 2025 ఆగస్టు 7న హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, అవినాష్ చౌదం డెస్ట్రోసొల్యూషన్స్ ప్రతినిధిగా హాజరై, ఐఐటి, హైదరాబాద్‌తో ఎం.ఓ.యు. మరియు ఎన్.డి.ఏ. ఒప్పందాలపై సంతకాలు చేశారు. అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టం మరియు భద్రతా అవసరం మరియు అటానమస్ డ్రైవింగ్ వాహనాలను సురక్షితంగా, సమర్థవంతంగా నడిపే ఆధునిక సాంకేతికతలు. ప్రపంచవ్యాప్తంగా వీటి మార్కెట్ వేగంగా విస్తరిస్తుండగా, భారతదేశంలోనే 2030 నాటికి అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టం మార్కెట్ ..70,000 కోట్లకు చేరుకుంటుందని నిపుణుల అంచనా. ఐఐటి హైదరాబాద్ – డెస్ట్రోసొల్యూషన్స్ భాగస్వామ్యం ఈ విస్తృత మార్కెట్‌లో కనీసం 10 వాటా, అంటే ..7,000 కోట్ల వ్యాపార అవకాశాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. భాగస్వామ్య లక్ష్యాలు ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం లెవల్2 మరియు లెవల్3 అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టం స్టాక్ అభివృద్ధి చేసి, దాన్ని పూర్తిగా ఇండస్ట్రీ రెడీ చేయడం. అదేవిధంగా, వాహన సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అంతర్జాతీయ సర్టిఫికేషన్స్ ఐఐటి హైదరాబాద్ సాధించేందుకు సహకరించడం. ప్రత్యేకత ఐఐటి హైదరాబాద్ ఈ సాంకేతికతను స్వీకరించడానికి ఆసక్తి చూపడానికి ముఖ్య కారణం, డెస్ట్రోసొల్యూషన్స్ అభివృద్ధి చేసిన సెక్యూరిటీ సొల్యూషన్స్ ఇటీవలి కాలంలో యూరప్ వాహనాల్లో విజయవంతంగా అమలు కావడం. ఈ అనుభవం వల్ల భారతీయ రోడ్ల క్లిష్ట పరిస్థితులకు సరిపోయే సిస్టమ్‌లను తక్కువ సమయంలో సిద్ధం చేయగలమనే నమ్మకం ఐఐటి హైదరాబాద్‌కు కలిగింది. భారతీయ రోడ్లకు ప్రయోజనం అసమాన రహదారులు, అధిక ట్రాఫిక్, అనియంత్రిత వాహన కదలికలు వంటి సవాళ్ల మధ్య కూడా, ఈ సెక్యూరిటీఎనేబుల్డ్ అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టం స్టాక్ వాహన భద్రతను, పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఇది ప్రమాదాల సంఖ్యను తగ్గించి, ప్రయాణికులకు మరింత సురక్షితమైన అనుభవాన్ని అందిస్తుంది. భవిష్యత్ దిశ డెస్ట్రోసొల్యూషన్స్ స్థాపకుడు కార్తీక్ కోతపల్లి, వచ్చే 10 సంవత్సరాల్లో భారతీయ రోడ్ల పరిస్థితులకు తగ్గ హైడ్రోజన్ వాహనాలు మరియు ఒకే ట్యాంక్‌తో 2000 కి.మీ రేంజ్ అందించే పెట్రోల్–ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వాహనాలు అభివృద్ధి చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఈ ప్రణాళికలు పర్యావరణహిత రవాణా, ఇంధన పొదుపు, మరియు సుస్థిర అభివృద్ధికి తోడ్పడతాయి. అదనంగా, ఈ విజన్‌లో భాగంగా ఖమ్మం జిల్లాలో 1,000 కోట్ల రూపాయల పెట్టుబడితో ఆధునిక వాహన తయారీ ప్లాంట్‌ను స్థాపించాలనే ప్రణాళిక సిద్ధమవుతోంది. ఈ తయారీ యూనిట్‌ను భారతదేశంలోని ప్రధాన ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చర్లతో కలిసి మోడల్‌లో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా వేలాది ఉద్యోగాలు, స్థానిక పరిశ్రమల అభివృద్ధి, మరియు గ్లోబల్ స్థాయి వాహన ఉత్పత్తులు ఖమ్మం నుంచే సాధ్యమవుతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం , ఐఐటి హైదరాబాద్ – డెస్ట్రోసొల్యూషన్స్ భాగస్వామ్యం దేశీయ ఆటోమొబైల్ భద్రతా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి చేర్చడంతో పాటు, భారతదేశాన్ని భవిష్యత్ వాహన సాంకేతికతలలో ముందంజలో నిలబెడుతుంది.

# రూ.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మధిర ఆగస్టు 16 ప్రభాతవార్త:

మధిర మండల పరిధిలో అనారోగ్యాల బారిన పడి చికిత్సలు పొందిన వారికి ప్రభుత్వ సహాయంగా స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన 43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్త, బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు లతోపాటు నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. మధిర, ఆళ్ళ నగరం, అంబర్పేట, చిలుకూరు, దెందుకూరు, దిడుగుపాడు, ఖమ్మంపాడు, మడుపల్లి, మహాదేవపురం, మల్లవరం, మాటూరుపేట, మాటూరు, నాగవరప్పాడు, రాయపట్నం, రొంపిమల, సిరిపురం, తొర్లపాడు, వంగవీడు, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 43,26,500 రు.ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి.. సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను కర్నాటి రామారావు వంశీకృష్ణ షేక్ జహంగీర్ తలుపుల వెంకటేశ్వర్లు, బండారి నరసింహారావు, నాగబోయిన రామారావు, సామినేని రామనాథం, కోట డేవిడ్, మైలవరపు చక్రి, మేదురు బాబు, గద్దల విజయ్, హనుమంతరావు, గొల్లమందల శీను, ఎకిటాల కృష్ణారావు, కరివేద రాంబాబు, నకరికంటి గోవింద్, ఓబుల్ లక్ష్మారెడ్డి, మైలవరపు లక్ష్మీ స్వాతి, కోమాకుల రమ, బాహాటం వనజ, గద్దల రూతమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వైద్యశాఖ చైతన్య గొంతుకగా కొండయ్యకు పురస్కారం




మధిర ఆగస్టు 16 ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధులు హెచ్ఐవి ఎయిడ్స్ టీబి వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్య పరుస్తున్న దెందుకూరు పిహెచ్చి హెల్త్ అసిస్టెంట్ లంకా కొండయ్యకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, డిఎం అండ్ హెచ్ ఓ కళావతి భాయ్ చేతుల మీదుగా కొండయ్యకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఖమ్మం జిల్లా పరిధిలో హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కొండయ్య తాను ఆకలింపు చేసుకున్న జానపద బాణీని ఉపయోగిస్తూ వైద్య ఆరోగ్య శాఖ పట్ల ప్రజల్లో ఉన్న అపవాదులు తొలగిస్తూ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయడం జరుగుతూ వస్తుంది. ఆయన చేస్తున్న ప్రచారాలు జిల్లాలో ఏ వైద్య శాఖ పరిధిలోని పీహెచ్సీ లలోని యంత్రాంగం చేయకపోవడం గమనార్హం. తాను చేస్తున్న విధి నిర్వహణలోనే ప్రవృత్తిగా విస్తృత ప్రచారాలకు లంకా కొండయ్య కు పేరుంది. ఈయన నిర్వహిస్తు న్న వృత్తి ప్రవృత్తి సేవలకు గాను బెస్ట్ సర్వీసెస్ క్రింద అవార్డుకు ఎంపిక చేసినట్లు వైద్య శాఖ అధికారులు వెల్లడించారు.




# వైరా - జగ్గయ్యపేట ప్రధాన రోడ్డుపై పడిపోయిన భారీ వృక్షం...

బోనకల్, ప్రభాతవార్త :



రావినూతల జానకిపురం గ్రామాల మధ్య శనివారం భారీ మర్రి చెట్టు రోడ్డుపై కూలింది. ఎన్నో ఏళ్లుగా పెద్ద పెద్ద ఊడలతో ఉన్న మర్రిచెట్టు ఒక్కసారిగా రోడ్డుపై పడిపోవడంతో రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. భారీ వృక్షం రోడ్డుపై పడే సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పింది. వైరా జగ్గయ్యపేట ప్రధాన రోడ్డు మార్గం కావడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలిసిన స్థానిక ఎస్ఐ పొదిలి వెంకన్న తన సిబ్బందితో కలిసి హుటాహుటిన అక్కడికి చేరుకుని రోడ్డుపై పడి ఉన్న వృక్షాన్ని ప్రొక్లైన్ ద్వారా తొలగించారు. దీంతో వాహనదారులు యధావిధిగా రాకపోకలు సాగించారు.



# యుద్ధ ప్రాతిపాదికన పంట నష్టంపై సర్వే నిర్వహించాలి

## - ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పోతునేని

బోనకల్, ప్రభాతవార్త :

గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకావర్షాలకు దెబ్బతిన్న పంటలకు వెంటనే యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం పై సర్వే నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రావినూతల, గార్లపాడు, రామాపురం తదితర గ్రామాల్లో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి, ఇతర పంటలను శనివారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పాపినేని రామనర్సయ్య, దొండపాటి నాగేశ్వరరావు, రైతులతో కలిసి పరిశీలించారు. రావినూతల గ్రామానికి చెందిన బోయినపల్లి చిన్న గోవిందు పత్తి పొలాన్ని వారు పరిశీలించారు.



# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పొదలు తొలగింపు

భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త :

భద్రాచలం శివారు ప్రాంతమైన అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల సెంటెన్స్ పాఠశాల నుంచి ఎర్ర బోరు గ్రామం వరకు వెళ్లే రహదారి కి ఇరువైపులా పొదలు ఎపుగా పెరిగాయి.దాంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు.కావున ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ గా ఉన్నందున ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా రాత్రి సమయంలో ఆ రహదారి లో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు భయపడుతుండడంతో విషయం తెలుసుకున్న ఆటో యూనియన్ జెఏసి అధ్యక్షులు మర్మం శంకర్,తన మిత్ర బృందం అయినా ఆటో యూనియన్ సభ్యుల సహకారం తో శ్రమదానానికి నడుం బిగించి ఆ రహదారి కి ఇరువైపులా వున్నా పొదలను తొలగిం చారు. ఆ



ఇరువైపులా వున్నా పొదలను తొలగించడంతో రహదారిన వెళ్లే వాహనదారులు, గ్రామస్తులు, పలువురు రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి కాకాని సురేష్,తోట చిన బాబు రావు,నోముల కృష్ణ,నేర్రబోయిన వెంకన్నబాబు, గన్నబోయిన రాజు, జెట్టి హరి, దుద్దుకూరి రాము, కట్టాం వెంకటేష్, గోసుల రఘు, యడ్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లంకు రీజనల్ స్థాయిబెస్ట్ స్టేషన్ మేనేజర్ అవార్డు

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

అల్లం నాగేశ్వరావు భద్రాచలం డిపోలో2023 ఏప్రిల్ లో కంట్రోలర్ నుండి స్టేషన్ మేనేజర్ గా పదోన్నతిపొంది నాటి నుండి నేటి వరకు దాతల ద్వారా భద్రాచలం బస్ స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు గావించారు. ముఖ్యంగా వాటర్ కూలర్ ఏర్పాటు,సీసీ కెమెరాల ఏర్పాటు, ప్లాట్ఫాములకు సౌండ్ బాక్స్ ల ఏర్పాటు మరెన్నో బస్టాండ్ లో ప్రయాణికులకుఉపయోగపడే కార్యక్రమాలు చేశారు.అలాగే ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మాట్లాడటం తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయడం లాంటి వాటిని అధికారులు గుర్తించి తనకు బెస్ట్ స్టేషన్ మేనేజర్ అవార్డులు ఇచ్చారు.2023 లో రీజనల్ బెస్ట్ స్టేషన్ మేనేజర్ గా అవార్డు అందుకున్నారు.2024 లో రీజినల్ బస్ స్టేషన్ మేనేజర్ గా అవార్డు అందుకున్నారు.2025 సంవత్సరం బెస్ట్ స్టేషన్ మేనేజర్ గా ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డు అందుకున్నారు.మూడుసార్లు అవార్డు పొందిహ్యాట్రిక్ సాధించారు. అల్లం నాగేశ్వరావు ప్రవృత్తి రీత్యా మంచి కళాకారుడు భద్రాచలంలో భద్రాద్రికళాభారతి సంస్థను స్థాపించి గత 24



సంవత్సరాలుగా అనేక సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇటు ఆధ్యాత్మిక అటు సామాజిక సేవా కార్యక్రమాలలోపాల్గొంటూ భద్రాద్రి ప్రజల మన్నలను పొందుతున్నారు. స్టేషను మేనేజర్ గా వృతిరీత్యా అధికారుల మన్నలను పొందుతూ ఖమ్మం రీజనల్ ఆఫీస్ లో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖమ్మం రీజినల్ స్థాయి బెస్ట్ స్టేషన్ మేనేజర్ గా అవార్డును ఖమ్మం రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా అల్లం నాగేశ్వరరావు అందుకున్నారు. ఈ సందర్భంగా సహచర ఉద్యోగులు అల్లం నాగేశ్వర రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రావెల్ రోడ్డు మంజూరు చేయాలి: సిపిఎం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో అంజుబాక గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ మాట్లాడుతూ... అంజుబాక గ్రామం నుండి మంగువాయు బాడవ వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయాలని,రెండు చోట్ల తూములు వేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా అంజుబాక గ్రామంలోని గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధం జరగటం లేదని,ఎక్కడి చెత్త అక్కడే ఉందని కారణం గ్రామపంచాయతీ ట్రాక్టర్ రిపేర్ లో ఉందని గ్రామపంచాయతీ కార్యదర్శి సమాధానం చెబుతున్నారని,వెంటనే ట్రాక్టర్ను రిపేర్ చేయించి గ్రామంలో ఉన్న పారిశుద్యాన్ని పరిశుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు దోమల మందు పిచికారి చేయలేదని, వెంటనే దోమల మందు చల్లాలనిఅంతేకాకుండా గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు



మంజూరు కాలేదని పూరి గుడిసెలు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ సమస్యలు పరిష్కారం చేయకుంటే భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కుడుముల రాంబాబు, కనకమ్మ,కొర్సా నరసింహారావు, కుంజా రాంబాబు ,బాలరాజు ,సారమ్మ, వీరమ్మ ,భీమయ్య, సంధ్య, వేణు, శ్రీను ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:





బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గాంధీనగర్ శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శని వారం ఘనంగా కన్నుల పండుగ, అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఆలయ కమిటీ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.ఉదయం 9 గంటలకు గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిసి పిఎస్పీడీ మేనేజర్ రామారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు , కృష్ణ తత్వం గురించి భక్తులకు తెలియజేశారు, భగవద్గీత శ్లోకాలను చిన్నారులు ఎంతో మధురంగా ఆలపించారు. భగవద్గీత శ్లోకాలు ఆలపించిన చిన్నారులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో భగవద్గీత శ్లోకాలు ఎంతో చక్కగా ఆలపించారని వారిని అభినందించారు అదేవిధంగా వారికి భగవద్గీత శ్లోకాలు నేర్పిన గురువు కళ్యాణి అభినందించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, మధ్యాహ్నం మూడు గంటలకు మందిరం వద్ద ఉట్టి ఉత్సవం నిర్వహించి శ్రీకృష్ణ సేవా సమితి మహిళా బృందం చే



కోలాటం ఉత్సవంతో స్వామివారి ఊరేగింపు సారపాక ప్రధాన కూడలిలో ముత్యాలమ్మపేట, ముత్యాలమ్మ గుడి వరకు కొనసాగింది .సారపాక సెంటర్లో, ముత్యాలమ్మ గుడి వద్ద ఉట్టి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గల్లా నాగభూషయ్య, బొడ్డు నరసింహారావు, బండారు కృష్ణయ్య, పెళ్లి గోపయ్య, పిడుగు కొండలరావు , బండారు సత్యనారాయణ, గల్లా రామకృష్ణ ,గంగినేని వీరాంజనేయులు ,సాదా లక్ష్మీనారాయణ ,వలసపల్లి కృష్ణారావు, కానూరి ఈశ్వరరావు ,గుండు బోయిన శ్రీనివాసరావు ,వై కొండలరావు, పిడుగు అజయ్, వంశీ ,శ్రీకృష్ణ మందిర్ సేవ సమితి మహిళా సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ యాదవ్‌ల కాలనీలో

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని యాదవుల కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు అన్నదానం ఏర్పాటు చేశారు సాయంత్రం ఉట్టి కొట్టారు .గ్రామస్తులందరూ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:




భద్రాచలం పట్టణంలో అశోక్ నగర్ కాలనీ డీవీకే భవనంలో ఏఐయుకేఎస్ అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు దాసరి సాయన్న మాట్లాడుతూ. ఈనెల 25 ,26 తేదీలలో మహబూబ్ బాద్ నగరంలో మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలకు దేశంలో ఉన్న ప్రముఖ రైతు సంఘాల నాయకులు,ప్రముఖులు మేధావులు రాబోతున్నారని వారు అన్నారు. 25 తేదీ రోజున మధ్యాహ్నం 12 గంటలకి రైతు మహా ప్రదర్శన బహిరంగ సభ ఉంటుంది ఈ బహిరంగ సభకి రైతులు ప్రజలు అందరూ రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో రైతుల బాధలు కష్టాల్ని చర్చించి వారి యొక్క డిమాండ్స్ ని పరిష్కారం మార్గానికి పోరాటాలు నిర్వహించాలని ఈ మహాసభ వేదిక కాబోతుందని ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని మండిపడ్డారు .రైతులకు గిట్టుబాటు ధర రుణమాఫీ విత్తనాలు పురుగుమందులు సబ్సిడీలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫెర్టిలైజర్ షాపులు వారు నకిలీ విత్తనాలు నకిలీ పురుగుమందులు రైతులపై భారమైన ధరలు వేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్న అగ్రికల్చర్ అధికారులు స్పందించే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీసుకున్న పురుగుమందుల కి మందు కట్టలకు బారు వడ్డీ వేసి లక్ష రూపాయలను వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు రైతులు పడుతున్న కష్టాలని షాపులు చేస్తున్న మోసాల మీద స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈనెల 25, 26 తేదీలలో జరుగుతున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భాస్కర్ అన్న, కృష్ణవేణి, షకీరా, శివ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షుడిగా పెరుమల అజయ్ కుమార్

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాచలం అండ్ సమితి యూనిట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మండలాలలో పనిచేస్తున్నటువంటి నాలుగో తరగతి ఉద్యోగులందరూ పాల్గొని నూతన సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెరుమాళ్ళ అజయ్ కుమార్, కార్యదర్శిగా కె.సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా మడివి రత్తమ్మ, ఉపాధ్యక్షులుగా కే.లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్.మోహన్ రావు, కోశాధికారిగా జి.సుబాకర్, కో ఆప్షన్ సభ్యులుగా కే.యూసుఫ్, మహిళా అధ్యక్షురాలుగా బి. అనిత, కార్యదర్శిగా ఎస్.స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

# కథల, కవితల పోటీల విజేతలకు పురస్కారాలు

## - బాలల కథల పోటీల సంకలనం ఆవిష్కరణ

**ఖమ్మం, ఆగష్టు 16, ప్రభాతవార్త:**

ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్‌లో వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, వురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో వురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు



తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయనున్నామని సునంద తెలిపారు. ప్రతి ఏటా బాలలతో రాయించి పుస్తకాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతి థులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో సందడిగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## - శోభాయమానంగా అలంకరించిన బృందావనం

## - ఉట్టి కొట్టి సంబరాలని ఉర్రూతలూగించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 16, ప్రభాతవార్త :**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో శోభాయమానంగా బృందావనం సెట్టింగ్ ను తీర్చిదిద్దారు. ఈ బృందావనంలో చిన్ని కృష్ణుడు చేష్టలు, రాధాగోపికల నృత్యాలు, పాలకడవలతో గోపికల అల్లరి తదితర సన్నివేశాలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో మురిసిపోయారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలను హుషారుగా, ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టే సన్నివేశంలో పాల్గొన్నప్పుడు రాధా గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు శ్రీకృష్ణుడిపై రంగు నీళ్ల చల్లే సన్నివేశం మధురానుభూతిని కలిగించింది. పాఠశాలను చిన్ని కృష్ణుల పాదముద్రలతో, రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ






శ్రీకృష్ణుడు బోధనలు తెలిపిన భగవద్గీత ద్వారా సమాజ తీరు తెన్నులను, మన జీవన విధానాన్ని మార్చుకునే పద్ధతులను తెలియజేసిందని తెలిపారు. శ్రీకృష్ణుడు పురాణ కాలంలో నిర్వహించిన పద్ధతులు నేటి సమాజాన్ని సంపూర్ణంగా మార్చివేసే విధంగా ఉన్నాయన్నారు. ప్రతి గృహంలో చిన్ని కృష్ణుడి పద్ధతులలో చిన్నారులు చేసే అల్లరి పనులను చూసి తల్లిదండ్రులు మురిసిపోవడం సహజంగా జరుగుతూనే ఉందన్నారు. విద్యార్థులకు ఆధ్యాత్మిక విషయాలతో పాటు చదువులలో ఉత్తమంగా రాణించేలా తమ పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముకుందా ముకుందా కృష్ణా

## - ఆనందోత్సవాలతో శ్రీ కృష్ణాష్టమి సంబురాలు

## - కృష్ణ మందిరాలలో, గోశాలలలో ప్రత్యేక పూజలు

## - చిన్నారులకు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలు

## - ఉట్టి కొట్టే వేడుకలతో జోష్

**ఖమ్మం , కల్చరల్ ఆగష్టు 16 ప్రభాతవార్త:**

శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం ఆనందోత్సవాలతో జరిగాయి. శ్రీకృష్ణ మందిరాలలో , గోశాలలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలు వేసి తల్లిదండ్రులు మురిసిపోయారు. వివిధ కూడళ్ళలో ఉట్టి కొట్టే సంబురాలు హోరెత్తాయి. నగరంలోని నర్తకి టాకీస్ రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణుని వేషధారణల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గుజరాతి మహిళలు







దాండియా నృత్యాలతో అలరించారు. ఉట్టి కొట్టే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక గొల్లగూడెం, బల్లేపల్లి ప్రాంతాలలో యాదవ సంఘాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, ఉట్టి కొట్టే ఉత్సవాలను వేడుకగా నిర్వహించారు. స్థానిక ప్రకాష్ నగర్ శ్రీకృష్ణ మందిరం, పలు గోశాలలో గోకులాష్టమి వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## - చిన్నికృష్ణుడు, గోపికలుగా చిన్నారులు

**కొత్తగూడెం, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపికలు, శ్రీకృష్ణుడు వేషధారణలో అలంకరించి పూజలు చేశారు. చిన్నిచిన్ని కృష్ణుడి పాదాలు వేసి తమ ఇంట్లోకి శ్రీకృష్ణపరమాత్ముని ఆహ్వానించారు.





















# మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 16 ప్రభాతవార్త:**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని మున్నేరు వాగు వరద ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, మున్సిపల్ కమిషనర్ అభిషేకాగస్త్య వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు ప్రజల సేవలో ఉంచి, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయబడ్డాయి. పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, అధికారులు ఫీల్డ్‌లోనే ఉండి, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, ఆహారం వంటి అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఖమ్మం ప్రజల భద్రత మా ప్రధాన లక్ష్యం అని, ప్రతి ఒక్కరి సహకారంతో ఈ పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొంటామని కమిషనర్ గారు పేర్కొన్నారు.

# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 16 ప్రభాతవార్త:**



శ్రీ రామకృష్ణ విద్యాలయంలో దేవాకి వాసుదేవరావు అధ్యక్షతన కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఉత్సాహంగా , భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి . విద్యార్థులు ఉట్టి కొట్టడం , కోలాటం నృత్యాలు ప్రదర్శించడం ద్వారా కార్యక్రమాన్ని మరింత రంజింపజేశారు . ఆచార్యులూ కోలాటంలో భాగస్వాములై విద్యార్థులను ఉత్సాహపరిచారు . చివరగా ప్రసాద వితరణ అనంతరం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది . ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణ – రాధా వేషధారణలో హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు , పోషకులు , ఆచార్యులు పాల్గొన్నారు .

## ఇసుక వాగు ఉధృతి

### - ప్రమాదాలు జరుగకుండా పోలీస్ శాఖ పర్యవేక్షణ




**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 16 :**

మండలంలోని ఎలకలగూడెం గొందిగూడెం కొత్తూరు మధ్యలో ఇసుక వాగు భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహించింది. శనివారం ఉదయం నుండి మనుబోతుల గూడెం, వేములూరు అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించింది. ఈ కారణంగా ఎలకల గూడెం, వేములూరు, మనుబోతుల గూడెం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి ప్రమాదాలు జరుగకుండా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. పంచాయితీ ట్రాక్టర్లు అడ్డంగా పెట్టి రాకపోకలను నిషేధించారు. ఎప్పటికప్పుడు వరద ఉధృతిని పర్యవేక్షిస్తూ, ప్రజలకు సూచనలు ఇస్తూ ప్రమాదాలు జరుగకుండా నివారించారు. అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ భారీ వర్షాల నేపథ్యంలో పొంగుతున్న వాగులు, వంకలు పరిశీలించి వరద ఉధృతి పై ప్రజలకు తగు సూచనలు, సలహాలు ఇచ్చి ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తం చేశారు.




## కృషికి దక్కిన ప్రతిఫలం అవార్డు అందుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు16 :**



మణుగూరు ఫారెస్ట్ సబ్ డివిజన్ మణుగూరు రేంజ్ పరిధిలోని అశ్వాపురం మండలం మనుబోతులపాడు ఇన్చార్జి సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పునేం నాగరాజు ఉత్తమ ఫారెస్ట్ ఉద్యోగిగా అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభను కనపరించినందుకు గాను 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అటవీ అధికారి(డిఎఫ్ఓ) క్రిష్ణ గౌడ్ ఐఎఫ్ఎస్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. తన వృత్తిని దైవంగా భావించి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఒత్తిడులు వచ్చినా, ఎక్కడా తలొగ్గకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించి ఉన్నత అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నందుకు పలువురు ప్రకృతి ప్రేమికులు అభినందనలు తెలియచేశారు.

## గిరిజన గ్రామాల్లో పర్యటించిన తహశీల్దార్

### - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 16 :**

మండల పరిధిలోని గొంది గూడెం కొత్తూరు ఎలకలగూడెం వేములూరు మనుబోతుల గూడెం గిరిజన గ్రామాల్లో అశ్వాపురం తాసిల్దార్ ఏ మణిధర్ శనివారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా గొందిగూడెం కొత్తూరు ఎలకలగూడెం గ్రామాల మధ్యలో తుఫాన్ ప్రభావం మూలంగా పొంగి ప్రవహిస్తున్న ఇసుక వాగును వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం మూలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని గిరిజన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పొంగి ప్రవహించే వాగులను దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం శనివారం రాత్రి వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో ఇసుక వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందన్నారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం తుఫాన్ విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్ అలెర్ట్ లో ఉన్న దృష్ట్యా వాగులు వంకల పరివాహక ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల ప్రజలు ఏవైనా ప్రమాదాలకు గురి అయితే అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 16:**



మండల వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు రాధ కృష్ణుని వేశధారణ చేసి తల్లితండ్రులు మురిసిపోయారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇ బయ్యారం యాదవ కాలనీలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలతో పాటు, శ్రీకృష్ణుడి డోలారోహణ వేడుకలు భజన సంకీర్తన మధ్య జరుపుకున్నారు. ఐలాపురం(ఎల్చిరెడ్డిపల్లి) బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు వీర కుమారి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉల్లాసంగా ఉట్టి కొట్టే వేడుక నిర్వహించారు. ఇ బయ్యారంలో గల సంతాన వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని యువత భారీ సంఖ్యలో పాల్గొని ఆనంద ఉత్సవాల నడుమ నిర్వహించారు. మండల పరిధిలోని చెగర్సల గ్రామంలో గల శ్రీ లక్ష్మీదేవి శ్రీకృష్ణ పంచ పాండవుల ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద యజ్ఞ యాగాలు నిర్వహించారు. భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొని పూజాలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. లక్ష్మీ దేవి సమేత శ్రీ కృష్ణుడికి, పంచ పాండవులకు పూజలు నిర్వహించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ఆలయ కమిటీ వారు ముందస్తు చర్యలు చేపట్టారు. ఊరేగింపుకు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసిన సి ఐ వెంకటేశ్వరావు, ఎస్ఐ సురేష్ కి భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్సవ కమిటీ లు జాగ్రత్తలు పాటించాలి

### - అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 16 :**

అశ్వాపురం పోలీస్ స్టేషన్ నందు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ విగ్రహం ఏర్పాటు చేసినప్పుడు తప్పనిసరిగా అన్ని శాఖల అనుమతిని తీసుకావాలని, గణేష్ విగ్రహ ఏర్పాటుకు రహదారికి ఆటంకం కల్పించరాదని పోలీస్ వారి అనుమతి లేకుండా వివాదాస్పద ప్రదేశాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేయరాదని, విగ్రహమును ఏర్పాటు చేయునప్పుడు విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున కమిటీ మెంబర్లు జాగ్రత్త వహించాలని, విగ్రహమును ఏర్పాటు చేసిన తర్వాత నవరాత్రుల సమయంలో ఎటువంటి అశ్లీల కార్యక్రమాలు ఏర్పాటు చేయరాదనీ, ఎటువంటి కల్చరల్ ప్రోగ్రామ్స్ కైనా పోలీసు వారి అనుమతి తప్పనిసరని విగ్రహం వద్ద ఎటువంటి లాటరీలు జూదములు నిర్వహించరాదని, విగ్రహాల వద్ద తప్పనిసరిగా కమిటీ మెంబర్లు రాత్రిపూట నిద్రించాలని లేనిచో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల వారే బాధ్యులవుతారని, విగ్రహ నిమర్జనం సమయంలో ఎటువంటి డీజేలు ఏర్పాటు చేయరాదని వాటికి అనుమతి లేదని రాత్రి నిర్దేశ సమయం దాటిన తర్వాత ఇతరులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా మైకులు ఆఫ్ చేయాలని, నిమజ్జనం చేయు తేదీ మరియు ప్రదేశమును ముందుగానే పోలీస్ వారికి తెలియజేయాలని నిమజ్జన ఊరేగింపు సమయంలో అనవసర గొడవలు గాని ఉద్రిక్తతలు గాని తలెత్తిన దానికి కమిటీ వారే బాధ్యులవుతారని కావున వారు తమ ఉత్సవ కమిటీ సభ్యులందరినీ జాగ్రత్తలు పాటించేలా చూసుకోగలని తెలిపారు.




## ముకుందా...ముకుందా...

### - మణుగూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :**

మణుగూరు మండలంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రామానుజవరం గ్రామం నందు శ్రీ సంతాన వేణుగోపాలస్వామిఆలయం, మణుగూరు శ్రీవేణుగోపాలస్వామి ఆలయాల్లో భక్తులు శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద అత్యంత ఉత్సాహంగా యువత ఉట్టికొట్టారు. మణుగూరు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని మల్లిడి లాలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, రామానుజాచార్యులు, ఆయా కమిటీల సభ్యులు కందిమల్ల రామయ్య, కూచిపూడి బాబు, నోముల రవి, లక్కినేని నర్సయ్య, యలమాటి పూర్ణ, కొండేటి గురుమూర్తి, తోటకూర సతీష్, ఈరెల్లి కోటయ్య, కుర్రం శ్రీను, కందుల వెంకటేశ్వర్లు, నెల్లూరి నర్సింహారావు, కందిమల్ల నర్సింహారావు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మణుగూరులో నూతనంగా బృందావనం కాలనీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16:**




మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో నూతనంగా బృందావనం కాలనీని ఏర్పాటు చేసుకుని శనివారం ఈ కాలనీ వ్యవస్థాపకులు ఈసాల రాంబాబు, కవిత దంపతుల చేత ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి రోజున నూతన కాలనీని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ. పుల్లయ్య, కొమరం నారాయణస్వామి, కమటం వెంకటేశ్వర్లు, సీహెచ్ వెంకటరెడ్డి, సూర్యనారాయణ రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

ఇల్లందు ఆగస్టు 16 ప్రభాతవార్త:





రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాగులు, వంకలు పొంగి పొర్లుతుండడంతో పట్టణంలోని 1,2,3,5, 20వ, వార్డులలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటించారు. వరద ఉధృతికి గురైన ప్రాంతాలను పరిశీలించారు. తక్షణమే మరమ్మత్తు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 20 వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహానికి పూజలు నిర్వహించారు. చెరువు మత్తడిని పరిశీలించారు. ఎమ్మెల్యే తో పాటు నాయకులు మండల రాము, జాఫర్, సాంబమూర్తి, సూర్యం, శ్రీను, సదానందం తదితరులు ఉన్నారు.

# అంబులెన్స్ లోనే గర్భిణీ ప్రసవం

బూర్గంపహాడ్, ఆగస్టు 17, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని రాంపురం కెసిఆర్ కాలనీకి చెందిన గర్భిణీ స్వప్న పురిటి నొప్పులు అధికంగా రావటంతో మొరంపల్లి బంజర ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం ఉదయం 7 గంటలకు రాగ వైద్యులు పరీక్షించి నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించిన తరుణంలో నొప్పులు అధికం కావడం తో 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిగా అంబులెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకొని మొరంపల్లి బంజర ప్రభుత్వ ఆసుపత్రి నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రి కి తీసుకెళ్తున్న క్రమంలో నొప్పులు అధికం కావడంతో పైలట్ విజయ్ భాస్కర్ వాహనాన్ని మార్గ మధ్యలో నిలిపి వేశారు. ఇఎంటీ సుభద్ర



చాకచక్యంగా వ్యవహరించడంతో మూడో కాన్పులో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం అయిన వెంటనే తల్లి బిడ్డలను క్షేమంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిని వైద్యులు పరీక్షించి తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. స వ ు య ా ు స వ్ప్రా ర్తి తో వ్యవహరించిన పైలెట్ విజయ్ భాస్కరు, ఈఎంటి సుభద్రను వైద్యులు అభినందించారు.

# ఉద్యమాల వేగుచుక్క కామ్రేడ్ అయోధ్య

- బాధితప్రజల ధిక్కారస్వరం మూగబోయింది
- ఎర్ర జెండా గుండెల్లో ఒదిగిన విశాలి
- అయన నిష్క్రమణ పేద వర్గాలకు లోటు
- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 – ప్రభాతవార్త:

నాలుగు దశాబ్దాల ఏజెన్సీ కమ్యూనిస్టు ఉద్యమాన్ని తడిమి చూస్తే పీడిత ప్రజల మనిషి ఉద్యమాల వేగుచుక్క బొల్లోజు అయోధ్య గుర్తుకొస్తారు. అసమాన పోరాట యోధునిగా, ప్రజా సమస్యల పరిష్కారంలో మడమతిప్పని నాయకునిగా పేరున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయోధ్య నిష్క్రమణ పేద, బాధిత ప్రజలకు తీరని లోటు ఆయన జననం సామాన్యమే అయినా బాధిత ప్రజలపక్షంవహించిన ధిక్కారస్వరం మూగబోయిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన పోరాటం, గమనం గమ్యం ఎర్ర జెండా గుండెల్లో ఒదిగిపోయిన తీరు నిజంగా సువర్ణ అక్షరాలతో లిఖించే అధ్యాయమే. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి మండలంలో గల గానబండ్ల స్వగ్రామం అయినది. అయోధ్య ఏ ప్రాంతంలో జన్మించారో అదే ప్రాంతంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదములో తుది శ్వాస విడిచారు. నూనూగు మీసాలప్రాయంలో మణుగూరు ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన అయోధ్య నాలుగు దశాబ్దాలపాటు పాటు సాగించిన రాజకీయ ప్రస్థానం ఈ ప్రాంతంలో ఓ మైలురాయిగా నిలిచింది. తొలినాళ్ల నుండి కమ్యూనిస్టు భావాజాలంగల కుటుంబం కావడంతో అయోధ్య సహజంగానే ఎర్రజెండా సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్నారు. ప్రస్తుత పినపాక ఏజెన్సీ ప్రాంతంలో అప్పటి నాయకులైన దాట్ల వెంకటేశ్వర బాబు, మైసా కొండయ్య, పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి)తో కలిసి బలమైన ప్రజాఉద్యమాలు నిర్మించారు. పేదల పక్షపాతిగా, ముక్కుసూటి మనిషిగా పేరున్న ఆయన నిజం వైపు నిలబడి కొట్లాడేవారు. ఆ సమస్య పరిష్కారం కోసం ఎందాకైనా పోరాడేవారు. రెండు దశాబ్దాలుగా మణుగూరు ప్రాంతంలో ప్రధానంగా పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీకి అన్నీ తానై నిలిచారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడే ఆయన కడదాకా కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తుపాకీ తూటాలకి గుండెను ఎదురొడ్డి ఎర్రజెండా దమ్మును చాటారు. పీపుల్స్ వార్ (నక్సలైట్లు మావోయిస్టులు) ఉద్యమం బలంగా ఉన్న ఈ ప్రాంతంలో ఆనాటి పీపుల్స్ వారి నాయకులు కొండన్న, మంగన్న దళం అయోధ్యని అడవుల్లోకి ఎత్తుకెళ్లి నువ్వు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేపట్టడం మా పీపుల్స్ వార్ ఉనికికి ప్రమాదంగా మారుతోందని, తక్షణమే ఆపాలంటూ పాయింట్ బ్లాక్ రేంజిలో తుపాకి ఎక్కి పెట్టినా అదరని బెదరని అయోధ్య ఎర్ర జెండా గుండెల్లో ఒదిగి పోతా....దమ్ముంటే కాల్చండంటూ ఎదురొడ్డి నిలిచిన దమ్మున్న కమ్యూనిస్టు నేత అయోధ్య. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో జనమే తప్ప వ్యక్తిగత జీవితం లేని ఆయన తుది శ్వాస వరకు సామాన్య జీవితాన్ని గడిపారు. ఎన్నో ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు చేసి ప్రజల కోసం జైలు జీవితాన్ని గడిపారు. పినపాక నియోజకవర్గంలో జమీందారులు, పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దున్నేవాడికే భూమి దక్కాలనే నినాదంతో వేలాది ఎకరాల భూములను పేదలకు పంచారు. ఒకానొక దశలో ఓ జమీందారు అయోధ్యకు 250 ఎకరాల భూమిని రాసిస్తే దానిని కూడా తృణప్రాయంగా లెక్క కట్టి పేదలకు పంచిపెట్టిన నిజమైన కమ్యూనిస్టు. అసమానతలు లేని సమాజం, దోపిడీ లేని రాజ్యం, సంపద అందరికీ సమానంగా ఉండాలనే సిద్ధాంతాలతో ముందుకు సాగిన అయోధ్య బడుగు బలహీన వర్గాలకు అన్నగా, పేదలకు అన్నం ముద్దగా నిలిచారు. ఏదైనా పని కోసం తనని నమ్మి వచ్చిన ప్రజలకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేసేవారు. కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. హమాలీల సంఘం, గుమస్తాల సంఘం, బొగ్గు ముఠా సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లను ముందుండి నడిపించారు. బూర్గంపాడు నియోజకవర్గ పరిధిలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత ఆయనకే దక్కింది. దేశ రాష్ట్ర రాజకీయ అవసరాల నిమిత్తం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)అధిష్టానం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి పనిచేశారు. సిపిఐ పొత్తుతో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యేల గెలుపులో ప్రధాన భూమికి పోషించారు. అయోధ్య తలుచుకుంటే గెలుపు ఓటములు ఇట్టే తేలిపోతాయని ఈ ప్రాంత ప్రజల్లో ఉన్న బలమైన నమ్మకం. మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని గట్టిగా నమ్మి కీలక పాత్ర పోషించిన అయోధ్య ప్రస్తుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి 400 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి ప్రజలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై చైతన్యపరిచారు. పినపాక నియోజకవర్గం లో బి టి పి ఎస్ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారు. నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న వారికి హేతుబద్ధమైన ప్యాకేజీ ఇప్పించడంతో పాటు ఆ పరిశ్రమలో ఉద్యోగాల కల్పనకు ఆయన చేసిన కృషి చిరకాలం నిలిచిపోతుంది. ఉద్యమాల స్ఫూర్తికి ప్రతిరూపంగా, అసమాన త్యాగాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న అయోధ్య ఎర్ర జెండా గుండెల్లో వినం రంగా ఒదిగిపోవడం ఇటు కమ్యూనిస్టు పార్టీతో పాటు పేదలకు తీరని నష్టాన్ని, శోకాన్ని మిగిల్చింది. జీవ పరిణామ క్రమంలో మనిషి మరణం తధ్యమే అయినా ఆయన చేసిన అసమాన త్యాగాలు పోరాటాలు చిరస్మరణీయంగా మిగిలే ఉంటాయి. ఎర్ర జెండా కింద పడకుండా ఎదురొడ్డి నిలిచిన ఆయన నింగికి ఎగసిన ఎర్ర తార అయ్యారు. ఆ పోరాట యోధుడు అయోధ్య నిష్క్రమణ వేళ జోహార్లు అర్పించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు ముందుకు సాగుదాం.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు భవిష్యత్తుపై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్‌తో జిఎం సమీక్ష

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :




ఇల్లందు ఏరియాలోని జిఎం ఆఫీస్ మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ తో జిఎం వి కృష్ణయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ మాట్లాడుతూ, ఇల్లందు ఏరియా లోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత, సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ యొక్క పనితీరు ఉత్పత్తి వ్యయంపై చర్చించామన్నారు. ఇల్లందు ఏరియా లో సంస్థ భవిష్యత్తు పై ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ తో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అనంతరం ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, పి.ఓ.గోవింద రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, మధుబాబు, రామ్మూర్తి, రాందాస్ శ్యాంప్రసాద్, డీజియం పర్సనల్ అజీర తుకారాం, సుధాకర్, సతీష్ సీనియర్ అకౌంట్ మురళి, గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివశంకర్, సంక్షేమ అధికారులు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి డైరెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యే

ఇల్లందు, ఆగస్టు16, ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూను కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఇల్లందు పరిసర ప్రాంతాల్లో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మట్టిని సింగరేణి అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పూసపల్లి జేకే ఓసి పనులను వెంటనే మొదలుపెట్టాలన్నారు. సింగరేణి భూములలో నివాసం ఉంటున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# దమ్మపేటలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుక

**దమ్మపేట, ఆగస్టు 16, (ప్రభాతవార్త):** మండల కేంద్రం దమ్మపేటలో స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్తసర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను పానుగంటి సత్యం భవన్‌లోదమ్మపేట గౌడ కులస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్నచిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించిన అనంతరం సంఘ నాయకులుపానుగంటి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్యఉద్యమం, విదేశీ వస్తు బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, అంటరానితనం నిర్మూలన,హరిజన సేవా సంఘాలు, రాత్రి పాఠశాలలు, హరిజనులకు దేవాలయంలో ప్రవేశం మొదలగువాటికి కృషి చేసిన ఉద్యమ నేత అని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలోమర్రి చెన్నారెడ్డితో సహకరించారని, తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని వివరిస్తూపుస్తకం రాసిన వ్యక్తి అని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంపీగా,పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజా సేవలు అందించి, ప్రజల యొక్కమన్ననలు పొందిన వ్యక్తి కావున లచ్చన్న అడుగుజాడల్లో నడిచి, బడుగు బలహీనవర్గాల కోసం పాటుపడటమే ఆయనకి మనం నిజంగా అందించే నివాళి అనిపేర్కొన్నారు. తదనంతరం దమ్మపేట పట్టణంలో సర్దార్ గౌతు లచ్చన్నకు జైజైఅంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాలుస్తూ,ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సుబ్బారావు, పానుగంటిరామారావు, మిడతా లక్ష్మీనారాయణ, రాజులపాటి చెన్నారావు, పానుగంటిఆదినారాయణ, రాజులపాటి మల్లయ్య, కందిమళ్ళ సాంబశివరావు, చిలుకబత్తులలక్ష్మణరావు, పానుగంటి వెంకటేశ్వరరావు, పానుగంటి మహాలక్ష్మయ్య, కొప్పులనాగరాజు, వేముల శ్రీను, కట్టా ప్రసాదు, బలగాని కృష్ణ, పానుగంటి పోలారావు,యార్లగడ్డ నాగు, కసగాని సూరి, పర్సా రామేశ్వరరావు, పామర్తినర్వేశ్వరరావు, పామర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# పేటలో ఓట్ చోర్.. గద్దె చోడ్ ర్యాలీ

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** మండల కేంద్రం అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఓట్‌చోర్ గద్దె చోడ్ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం దేశంలోఅధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యాన్నిదెబ్బతీస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని నిరసిస్తూ ఓటు చోర్‌గద్దె చోడ్ అనే నినాదంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులుకార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా మాట్లాడుతూ ప్రజల ఓటునుచోరీ చేసి అధికారంలోకి రావాలనుకునే బీజేపీ యత్నాలను ప్రజలుతిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్నకాంగ్రెస్ శ్రేణులు కొవ్వొత్తులు వెలిగించి బీజేపీ విధానాలపై తీవ్రంగానిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని ఈ పోరాటం చివరి



వరకు రాహుల్‌గాంధీ నేతృత్వంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలి..

**నేరేడుచర్ల ఆగస్టు 1 (ప్రభాతవార్త** ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుకోరారు. శనివారం ఆయన నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ గ్రామానికి చెందిన రావుల సత్యం అనే రైతుకు సంబంధించిన నాటు వేసిన పొలం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, కల్వర్టు తెగిపోయి సుమారు నాలుగు నుంచి ఐదు లారీల కంకర పొలం నిండా కమ్మి వేసిందని . ఇసుక మేట వేసిందని, కల్వర్టుకు కింది బాగానవున్న అనేక పొలాలు ధ్వంసం కావడం విచారకరమని



అందువల్ల వ్యవసాయ అధికారులు నష్ట అంచనావేసి తగిన పరిహారం అందించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఆ కల్వర్టు వల్ల రైతాగానికి నష్టం వాటిల్లుతుంది తక్షణమే వంతెనకు ఖానాలు నిర్మించాలని ప్రస్తుతం ఉన్నగూనల వల్ల నష్టం జరిగిందని, పొలంలో పేరుకుపోయిన కంకర ఇసుక తీసివేయడానికి వేలాది రూపాయలు ఖర్చవుతుందని ఈ సంవత్సరం పంట పూర్తిగా పోయినట్లేనని అందుకు పెట్టుబడి తో పాటు పంట నష్టాన్ని అంచనా వేయాలని, నేరేడుచర్లకు కల్వలదిన్నె గ్రామానికి రోడ్డు తెగిపోవడం వల్ల రాకపోకలు మూసుకుపోయాయి అని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలు యధావిధిగా జరిగేటట్లు చూడాలని రైతులు వ్యవసాయం చేసుకోనేందుకు ట్రాక్టర్ కూడా వెళ్ళే పరిస్థితి లేదని సుమారు పది కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని అన్నారు. పొలాలను పరిశీలించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సామాజిక కార్యకర్త శీలం వీరేంద్ర నాయుడు ఉన్నారు

# ఆపదలో ఆదుకుంటున్న సీఎం రిలీఫ్ ఫండ్

**గరిడేపల్లి,ఆగస్టు 16, (ప్రభాతవార్త :** ఆపదలో పేదలను సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి అన్నారు. శనివారం కల్మల్ చెరువు గ్రామంలో అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడుతున్న ఏడుగురు బాధితులకు ఆర్థిక సహాయం కింద 2,84,500 రూపాయలను గ్రామ శాఖ అధ్యక్షుడు యోహాన్ ఆధ్వర్యంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి,మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య చేతుల మీదుగా అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేకమంది నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందన్నారు.భవిష్యత్‌లో కూడా మండలంలో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న నిరుపేదలకు అండగా ఉంటామన్నారు.




## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**





అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం భక్తులుఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని కోనేటిబజారు, గౌడ బజార్,కాళింగుల బజార్, పాత ఆంధ్రాబ్యాంక్ ఎదురు వీధి, బస్టాండ్ ఎదురుగా,పంచాయతీ కార్యాలయం, డ్రైవర్ బజార్, అటెండర్ కాలనీ, చిన్నంశెట్టిబజార్, దొంతికుంట, పేటమాలపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లోకృష్ణాష్టమి వేడుకలను సందడిగా చేశారు. ఆయా ప్రాంతాలలో ఉట్టికొట్టేకార్యక్రమం యువతీ, యువకుల కేరింతల మధ్య జరిగింది. యువత రంగులు జల్లుకుంటూఉట్టికొట్టేందుకు పోటీ బడ్డారు. చిన్నారులు గోపిక, కృష్ణ అవతారంలోఅలరించారు. దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు.

## పోడు సాగుదారులపై ఫారెస్టువారి వేధింపులు ఆపాలి



**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** పోడు సాగుదారలపై పారెస్టువారి వేదింపులను ఆపాలని సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగోకినపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోనిదిబ్బగూడెం పంచాయతీ శివారు దురదపాడు గ్రామ ఆదివాసీలు సాగు చేస్తున్న పోడుభూములను కందకాలు తీసి సాగు చేసుకునేందుకు వీలు లేకుండా ఆటంకపరచటాన్ని ఆయనతీవ్రంగా ఖండిరచారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా పోడు భూములనుఅడ్డుకోవడం బాధాకరమని వెంటనే అటీ అధికారులు ఈ చర్యలను వెనక్కితీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య సంఘం మండల అధ్యక్షుడుతండా ముత్యాలు, ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి కుంజార్జున్,లోకల్ నాయకులు కోరం కన్నయ్య, పాయం పోతురాజు, సున్నం కృష్ణ తదితరులుపాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**దమ్మపేట, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**





దమ్మపేట మండల వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపు కున్నారు. తెల్లవారు జామునుండి సమీపంలోని దేవాలయాలకు ప్రత్యేక పూజలు కొరకు భక్తుల తరలి వెళ్లారు.పలువురు వాకిళ్లలో ముంగిళ్ళలో కృష్ణుడు ఇంట్లోకి వస్తున్నట్లుగా పాదాలనువేసి పూజలు నిర్వహించారు. మరికొందరు తమ పుత్రికలను గోపికలు గా చిన్నకుమారులను శ్రీకృష్ణుని వేషధారణలో తరించారు. మండల కేంద్రంతో పాటు పలుగ్రామాలలో స్తంభం ఎక్కే ఆటను యువత అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులుగెలుచుకున్నారు. అదేవిధంగా గ్రామాలలో సాయంత్రం వేళ యువత ఉట్టి కొట్టేకార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. పోటీలు పడి ఉట్టి కొట్టి బహుమతులు గెలుచుకున్నారు.

# ఉధృతంగా పేరుపల్లి వద్ద బుగ్గ వాగు- డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు చేరిన నీరు

రాకపోకలకు అంతరాయం
వాగును పరిశీలించిన డిపిఓ డిఎల్పిఓ

**కారేపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త**

కారేపల్లి మాదారం రహదారి మార్గంలో పేరుపల్లి బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో డిపిఓ ఆశాలత డిఎల్పిఓ రాంబాబు ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ శనివారం పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడే రాత్రి సమయంలో వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని వివరించారు ట్రాక్టర్ ద్వారా. డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న 15 కుటుంబాలను పేరుపల్లి హై స్కూల్ కు తరలించి పునరావాసం కల్పించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ వాగుల ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు . వచ్చే ప్రాంతాలను గుర్తించి సంబంధిత బాధితులు ఎవరైనా ఉంటే సురక్షి త ప్రాంతాలకు తరలించాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. గత వారం



రోజులుగాఉధృతంగా కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా చెరువులు కుండలు నిండిపోయాయి. వర్షాల ప్రభావంతో మండలంలో అనేక ప్రాంతాల్లో రైతులు సాగు మెట్ట పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని పేరుపల్లి వద్ద బుగ్గ వాగు శనివారం ఉధృతంగా ప్రవహించడంతో ఆ ప్రాంతం గుండా రాకపోకలు నిలిచిపోయాయి. పేరుపల్లి మాదారం ప్రధాన రహదారిపై బుగ్గ వాగు రోడ్డుపైన సుమారు ఐదు అడుగుల మేర ఉధృతంగా ప్రవహిస్తుంది. వర్షం తక్కువ ముఖం పట్టిన ఇల్లందు ప్రాంత ఏజెన్సీ గ్రామాలు, అడవుల నుండి నుండి విపరీతంగా వరద పోటెత్తాడంతో బుగ్గ వాగుకి అధికంగా నీరు చేరుతుంది. ఈ నేపద్యంలో మాదారానికి వెళ్లే రహదారి మార్గం పూర్తిగా నిలిచిపోయింది. అప్రమత్తమైన గ్రామస్తులు ఎవరు వాగు దాటే ప్రయత్నం చేయకుండా రోడ్డు వద్ద గ్రామపంచాయతీ రెవిన్యూ సిబ్బంది కాపలా కాస్తున్నారు. కాగా బుగ్గవాగు ఉధృతకి సమీపంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న వాళ్ళ కుటుంబాలు అప్రమత్తమయ్యారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో బుగ్గ వాగు కు వరద నీరు వరద నీరు పోటెత్తి కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుగ్గ వాగు సమీపంలో రక్షణ గోడ ఒకటి ఏర్పాటు చేసే విధంగా శాశ్వత పరిష్కారానికి అధికారులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎడతెరపిలేని వర్షాలతో మెట్ట పంటలకు తీవ్ర నష్టం

## పత్తి, మిర్చి వరి పంటలకు దెబ్బ

**కారేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సాగుచేసిన మెట్టపంటలకు తీ వ్ర నష్టం వాటిల్లింది .. ఎడతెరిపి లేకుండా నాలుగు గంటలకు పైగా కురుస్తున్న వర్షాలతో భారీగా పత్తి, పెసర మిర్చి, నువ్వు చేలల్లో వర్షం ధాటికి పడిపోయాయి కలుపు దీనికి తోడు వేసిన వంటలు సైతం వరద తీవ్రతకు కొట్టుకుని పోయాయి. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చీమలపాడు బాజీ మల్లయ్య గూడెం పాటిమీద గుంపు నాను నగర్ తండా బోటి తండా చింతల్ తండా గేటు వేలకాయలపల్లి ప్రాంతాల్లో పత్తిపైరకు తీవ్ర నష్టం జరిగింది. ఈ ప్రాంతంలో గిరిజన రైతులు సాగుచేసిన పత్తి పంట పూర్తిగా వరద నీటికి కొట్టుకపోవటం తో రైతులు ఆర్థికంగా కోలుకోలేని పరిస్థితి నెలకొంది జరిగినది. పంట సాగు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు మునిగిపోయిన పత్తి పైరును చూసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.



బాధిత రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ఉత్తమ ఆవేదన వ్యక్తపరుస్తూ వరదలకు దెబ్బతిన్న ప్రాంతాన్ని పర్యవేక్షి ంచి రైతులకు నష్టపరిహారం కల్పించవలసిందిగా కోరుతున్నారు. ఇకపోతేసింగరేణి మండలంలో ఈ వ్యవసాయ సీజన్లో సుమారు వత్తి 18వేలు, పెసర 3వేలు, నువ్వ 1500 ఎకరాల్లో సాగుచేసినట్లుగా వ్యవసాయశాఖ సిబ్బంది తెలుపుతున్నారు. కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత 10 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సింగరేణి మండలంలో పత్తి సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత ఏడాది మిర్చి వంట సాగుచేసి వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు రాక పెట్టన పెట్టుబడులు రాక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. కాగా ప్రస్తుత వ్యవసాయ సీజన్లో మండలంలో అనేక ప్రాంతాలలో రైతులు మిర్చి పంట సాగు విస్తీర్ణం తగ్గించి వత్తిమొక్కజొన్న వంటలపై దృష్టి సారించారు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలు లేకపోవడంతో ఇబ్బంది పడ్డ రైతాంగం ఒకేసారి కుండపోత వర్షం కొడవడంతో సాగుచేసిన పంట చేలు పడిపోయి నష్టాన్ని మిగిల్చాయి .మండలంలోని పేరుపల్లితోపాటు పలు ప్రాంతాలలో ముందుగాపత్తి సాగుచేసిన రైతులకు పంట ఏపుగా ఎదిగి పూత పిందె వచ్చే దశలో ఈ భారీ వర్షం రైతులను కోలుకోవాలని దెబ్బతీసింది దీనికి తోడు పలువురు రైతులు ముందుగా మిర్చి సాగు చేయాలనే క్రమంలో మిర్చి నారుమళ్లు కూడా వర్షాలకు కుళ్లిపోయి బారీగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు పలు పంచాయతీలలో పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందేలా పరిశీలించాలని రైతు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# పొంగి పొర్లుతున్న బుగ్గవాగు
# ఖమ్మం - మహబూబాద్ జిల్లాల కు రాకపోకలు బంద్

**నీటి ప్రవాహాన్ని పరిశీలించిన డిపిఓ ఆశాలత,సీఐ తిరుపతి రెడ్డి లో లెవెల్ బ్రిడ్జి తో ప్రజలు, రైతులు, ప్రయాణికులకు తప్పని తిప్పలు**





**కామేపల్లి, ఆగష్టు 16 ప్రభాత వార్త:**

కామేపల్లిమండలం బండిపాడు సమీపం లో ఉన్న బుగ్గ వాగు పొంగి పొర్లుతుండటంతో ఖమ్మం మహబుబాద్ జిల్లాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు బుగ్గవాగు పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఇక్కడ ఏలాంటి ప్రమాదాలు జరగకుండా సిఐ బి. తిరుపతిరెడ్డి, స్థానిక ఎస్సై బి. సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ రహదారికి ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డు పెట్టారు. పోలీసులు, రెవిన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది బుగ్గ వాగు వద్ద కాపలాగా ఉన్నారు. ఈ బుగ్గ వాగు ఉదృతిని శనివారం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సింగరేణి సీఐ బి. తిరుపతి రెడ్డి, ఎస్సై బి. సాయికుమార్, ఇంటిలిజెన్స్ ఎస్ఐ రహీం, ఆంజనేయులు, మండల పంచాయతీ ఆఫీసర్ పి. ప్రభాకర్ రెడ్డి ఇతర అధికారులు బుగ్గ వాగు దగ్గరకు వెళ్లి పరిస్థితిని సమీక్షి ంచారు.






## కామేపల్లి లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**కామేపల్లి,ఆగష్టు 16 ప్రభాత వార్త:**

కామేపల్లి సద్గురు మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందిరంలో రుక్మిణి సహిత రాధాకృష్ణుల ఉత్సవమూర్తులకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కళ్యాణాన్ని అత్యంత



వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కృష్ణం వందే జగద్గురు అంటూ భక్తులు నామస్మరణ చేస్తుండగా కళ్యాణం జరిపారు. జగద్గురు అయిన రాధాకృష్ణ కళ్యాణాన్ని విశిష్టతను తుంగతుర్తి సాయి రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ, ఉష, అర్చకులు నరసింహ శర్మ, నాగభూషణరావు, కేశగాని నాగయ్య, బి. శ్రీనివాస్, పి. సైదులు, మనోజ్, బ్రహ్మం, మోసం కృష్ణమూర్తి, రమేష్, నాగేష్, సందీప్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం ఉట్లు కొట్టే కార్యక్రమంలో యువతి యువకులు, చిన్నారులు, పెద్దలు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సిఐటియు మండల మహాసభ విజయవంతం చేయండి

**కామేపల్లి, ఆగష్టు 16 ప్రభాత వార్త:**

కామేపల్లి సిఐటియు 9వ, మండల మహాసభ కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో దుగ్గి పాపారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సభ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టనట్టుగా ఉందని ఇప్పటికీ కార్మికులు అనేక ఇబ్బందులతో



సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం కార్మికులు కనీస వేతన చట్టం అమలుకై పోరాడాలని రాజ్యాంగం ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కామేపల్లి సిఐటియు మండల కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ కమిటీకి కన్వీనర్ గా బాదావత్ శ్రీను, కో కన్వీర్‌గా దుగ్గి పాపారాణి, 23 మంది తో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా కొత్తపల్లి ఉపేందర్, రమణ, హ ట్కర్ బుజ్జి, కొర్ర నీల, జయమ్మ, సుగుణమ్మ, నాగేశ్వరరావు, లక్ష్మీ మణి, స్వరూప, పద్మ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. రాబోవు రోజులలో ఈ కమిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు ఉధృతం చేస్తారని ఆయన తెలిపారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

*తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం ఆఫీసులో రాజ బోయిన సైదులు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ శాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశంలో మాదినేని మాట్లాడుతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచిన పంటలకు ప్రధానమైన రసాయనిక ఎరువు యూరియా సరఫరా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో కౌలు రైతులకు ఇచ్చిన హామీని అమలుపరచకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 40 శాతం మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంతో యూరియా, ఇతర ప్రభుత్వ పథకాలు అందటం లేదని అన్నారు. కౌలు రైతులు చిన్న సన్నకారు రైతులే అత్యధికంగా వ్యవసాయం చేయడం మూలంగా యూరియా మరియు ఇతర రసాయనిక ఎరువులు అందకపోవటంతో దిగుబడి తగ్గి నష్టపోతున్నారని



ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను గుర్తించి యూరియా సరఫరా చేయాలని యూరియా సరఫరాకు పట్టాదార్ పాస్ బుక్ నిబంధన తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ నన్నేసాహెబ్, షేక్ మస్తాన్, ముచ్చింతల చెన్నయ్య, చల్లా నాగేశ్వరరావు, కట్టా దరగయ్య, మేడి బిక్షం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే..

*సత్తుపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త :*

సత్తుపల్లి మండలం గౌరీ గూడెం గ్రామానికి చెందిన దమ్మపేట ఎంపీడీవో భీమ్ రెడ్డి రవీందర్ రెడ్డి దంపతుల కుమారుడు నిశాంత్ రెడ్డి, వధువు అనూషాల వివాహము ఇటీవల జరిగింది. శనివారం గౌరీగూడెం గ్రామంలోని ఎంపీడీవో రవీందర్ రెడ్డి స్వగృహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ్ లక్ష్మీ, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

**- ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే...**

**- ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన గ్రామాల లబ్ధిదారులు....**

*సత్తుపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ ఇళ్ళను గ్రామాల్లో లబ్ధిదారులు కట్టుకుంటున్న ఇల్లు తీరును శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద స్వయంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లా సహాయ సహకారాలతో మొదటి దశ కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు సంతోషంగా ఉత్సాహంతో నిర్మించుకుంటున్నారు. మండలంలో రుద్రాక్ష పల్లి, తాళమడ, పాకల



గూడెం, గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు స్వయంగా నిర్మించుకుంటున్న ఇల్లను స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించి లబ్ధిదారులని అడిగి తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు చేసుకోండి ప్రభుత్వం నుంచి మీకు అందిస్తున్న 5 లక్షల రూపాయలు మీ సొంత అకౌంట్లో జమ చేస్తామని ఎమ్మెల్యే లబ్ధిదారులకు వివరించారు. పై గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందను లబ్ధిదారులు చాలా సంతోషంగా ఆనందంతో ఎదురేగి స్వాగతం పలికి, తమకు ఇల్లు ఇచ్చినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు 15వ వార్డు జవహర్ నగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీ, బైపాస్ రోడ్డు, మసీదు రోడ్డు కిన్లీఫ్యాక్టరీ కాలనీలో, 11 మందిలబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి సిఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మండల, పట్టణ అధ్యక్షుడు, శివ వేణు, గాదే చెన్నారావు, కమల్ బాషా, మానుకోట ప్రసాద్, గ్రామస్తులు నున్న సత్యనారాయణ, తిరుమలరావు, లబ్ధిదారులు హాజరైనారు.

# అక్రమంగా తిన్న గొర్రెల డబ్బులను కక్కించాలి

**- జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు**

*పెనుబల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

గత ప్రభుత్వ హయాంలో యాదవ కురుమల సంక్షేమానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమంగా తిన్న గొర్రెల డబ్బును కక్కించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ముత్తగూడెం గ్రామంలో జి.ఎం.పి.ఎస్ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవ కురుమలను కోటీశ్వరులను చేస్తామని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో యాదవ కురుముల కంటే ఎక్కువగా కొంత మంది పశుసంవర్ధక శాఖ అధికారులు, దళారులు లాభపడ్డారు అన్నారు. అవినీతిని అరికట్టాలని జిఎంపిఎస్ ఆధ్వర్యంలో అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదు అన్నారు. గతంలో ఏసిబి విచారణలో 700 కోట్లు అవినీతి జరిగినట్లు ప్రకటించగా, ప్రస్తుతం ఈడి వెయ్యి కోట్ల అవినీతి జరిగినట్లు ప్రకటించిందని, ఈ కేసుల విచారణ మరింత వేగవంతం చేసి అన్ని జిల్లా, మండల స్థాయిలో పూర్తిస్థాయిలో వివరాలు రాబట్టాలని కోరారు. సమగ్ర విచారణ జరిపితే మరిన్ని కోట్ల



అవినీతి బయటపడే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు, దళారులు యాదవ కురుమల డబ్బులను పందికొక్కుల్లా మెక్కారని, ఆ అవినీతి డబ్బును వెంటనే కక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి సాకుతో గొర్రెల పంపిణీ పథకాన్ని పక్కకు పెట్టే కుట్ర చేస్తుందన్నారు. అది గనుక జరిగితే యాదవ కురుమలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా కనీసం నట్టల నివారణ మందులు ఇవ్వడం లేదన్నారు. అనేక ప్రమాదాల్లో గొర్రెలు మరణించినప్పుడు ఇన్సూరెన్స్ కల్పించడం లేదన్నారు. 50 సంవత్సరాలు నిండిన పెంపకందార్లకు ఐదువేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి కోటయ్య, పాశం తిరుపతిరావు, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ఏఈఓగా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం

*తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



ఏడు సంవత్సరాల క్రితం ఏఈఓగా బాధ్యతలు స్వీకరించిన జి.శివకుమార్ ఉత్తమ ఏఈఓగా జిల్లా కలెక్టర్ అనిల్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో సౌమ్యుడిగా పేరున్న జి.శివకుమార్ తన క్లస్టర్ పరిధిలోని రైతులతో పాటు తన సహచర ఉద్యోగులతో అన్యోన్యంగా ఉంటారు. ఆయా గ్రామాల రైతులతో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సూచనలు, సలహాలు ఇవ్వడంలో గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్కె. నాగుల్‌మీరా, ఏఈఓలు షేక్ హసీనా బేగం, జి. మాధవి, పి.నవ్య, బి. సాయి కుమార్, ఆర్. త్రివేణి, జి. శివకుమార్, జి. మురళీకృష్ణ, ఈ నవ్య ఉత్తమ ఏఈఓగా ఎంపికైనందుకు జి.శివకుమార్‌ను అభినందనలు తెలిపారు.

# తల్లాడలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త:*





శ్రీ కృష్ణాష్టమి పండుగను శనివారం తల్లాడ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పిల్లలను తల్లిదండ్రులు శ్రీకృష్ణుడి వేషదారణలో అందంగా అలంకరించారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన కల్లూరు క్రీడాకారులు

*కల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలు ఆగస్టు 15న జరగగా ఆ పోటీలలో కల్లూరు కు చెందిన పి. అనూష, బి నాగేశ్వరి, ఎస్ ఉమాలత, బాలికల విభాగం నందు కాగా బాలురు భాగము నందు కోటా రామ్ ముత్యాలు ఎంపిక జరిగినట్లు పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి నివేదిత, వ్యాయామ ఉపాధ్యాయులు బీమా వీరరాఘవయ్య లు వారిని అభినందించారు. ఈ నెల 18, 19 తేదీలలో హైదరాబాద్ ఇబ్రహీంపట్నం నందు జరిగే జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.






# స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదు

## బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు

*నేలకొండపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదని, ప్రభుత్వం పాలన గాలి వదిలేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు ఆరాటపడుతున్నాడని ఆయన విమర్శించారు శనివారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాలు గడువు ముగిసి రెండేళ్లు దాటినా ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కాంగ్రెస్ వర్గ



పోరు వలన పాలనను గాలికొదిలేసారని ఆయన అన్నారు. సొంత ఏజెండా ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో అధికారం కోసం ఆరు గ్యారంటీలు, 420 హమీలు ఇచ్చారని అన్నారు. కానీ నేడు ఆచరణలో విఫలమయ్యారని అన్నారు. సానిక సంస్థలకు నిధులు ఇవ్వకుండా నిర్వీరం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కనీసం బ్లీచింగ్ కు కూడ నిధులు లేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. రాష్ట్రంను కుటుంబం అంతా పాలన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలు అన్నారు. బీజేపీ కి పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఆర్టీఐ సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నాదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీకిఅత్యధిక స్థానాలతో గెలిపించాలని అని చెప్పారు. అందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. వాజ్ పాయ్ దేశం కు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ , జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు షేక్ షరీఫుద్దీన్, బిజెపి జిల్లా, మండల నాయకులు భవనాసి దుర్గారావు, మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, బాజా రామకృష్ణ, కొండా హర్ష, పురాణం దివాకర్, శివయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా పారిశుధ్యం..! ఏరులై పారుతున్న మురుగు..!!

**తరుణ వ్యాధులు వ్యాపించే అవకాశం**
**తురకగూడెం, కోక్యాతండాలలో పరిస్థితి దారుణం..**
**ప్రజల గోడు పట్టించుకోని ప్రత్యేకాధికారులు**
**పంచాయతీ కార్యదర్శులు ఉన్నట్లా..? లేనట్లా..?**
**జిల్లా అధికారులు స్పందించకుంటే ఇబ్బందే..**

*కూసుమంచి, ఆగస్టు 16 (ప్రభాతవార్త)*

: ఎడతెరిపిలేని వర్షాల సమయంలో తరుణ



వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన పంచాయితీ కార్యదర్శులు పత్తాలేకుండా పోయారు. కూసుమంచి మండలంలోని తురకగూడెం, కోక్యతండా గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. గ్రామాల్లోని వీధుల్లో ఎక్కడ చూసినా బురదమయం, చెత్తా చెదారం, పెంట కుప్పలతో దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు గ్రామంలోని సైడ్ డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు చెత్తా చెదారం, వ్యర్థాలన్ని ఒక చోట చేరి దుర్గంధాన్ని



వెదజల్లుతున్నాయి. గ్రామ పంచాయతీలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ, ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో విధి నిర్వహణలో పంచాయితీ కార్యదర్శులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవరిస్తున్నారు. ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతూ గ్రామాభివృద్ధిని విస్మరిస్తూ గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. కనీసం వారంలో మంగళవారం, శుక్రవారం నిర్వహించాల్సిన డ్రై డే కార్యక్రమాలు కూడా కార్యదర్శులు నిర్వహించకపోవడం శోచనీయం. బాధితులను పట్టించుకునే వారెవరు..??తురకగూడెం గ్రామంతో పాటుగా కోక్యాతండ గ్రామ పంచాయితీకి ఆవాసంగా ఉన్న కంసలి తండ, మంగలితండ లో డ్రైడే కార్యక్రమాలు సక్రమంగా చేయకపోవడంతో వీధులన్ని దుర్గంధంతో నిండి దుర్వాసనను కలిగిస్తున్నాయి. డ్రైనేజీలో మురుగు తీయక, బ్లీచింగ్ పౌడర్ చల్లక, దోమల నివారణకై దోమలు మందు కూడా పిచికారీ చేయక దోమలు వృద్ధి చెంది నానా అగచాట్లు పడుతున్నమని బాధను బాధితులు వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మంచి నీటి ట్యాంకులను సైతం సరిగా శుభ్రం చేయకపోవడంతో నివాస గృహాలకి సరఫరా అయ్యే నీరు మలినాలతో కలుషితం అవుతున్నాయని చెప్పినా మా గోడు వినేవారు కరువయ్యారని గ్రామ వాసులు రోధిస్తున్నారు. ఉన్నతాధికారుల అండదండలతోనే సదరు పంచాయితీ కార్యదర్శులు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల అండదండలతోనే సదరు పంచాయతీ



కార్యదర్శిలు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు కార్యదర్శిల దృష్టికి తీసుకెళ్లినా సరే స్పందించడం లేదని, గ్రామ స్థాయిలో ప్రజలకి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కారించాల్సిన పంచాయితి కార్యదర్శిలు ఇవేమీ పట్టనట్లుగా వ్యవరిస్తుండటం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించకపోతే తరుణ వ్యాధులు వ్యాపించే అవకాశం లేకపోలేదు.

# పాలేరు రిజర్వాయర్ సందర్శించిన అడిషనల్ డీసీపీ

*కూసుమంచి, ఆగస్టు 16 (ప్రభాతవార్త) :*

ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వాయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా !! అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం



నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం ఆందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టాలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సైలు నాగరాజు, దివ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నానో యూరియాతో అధిక దిగుబడులు



*నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

నానో యురియాను వినియోగించి రైతులు అధిక దిగుబడులను సాధించాలని కూసుమంచి ఏడిఏ ఎం.సతీష్ వెల్లడించారు. శనివారం మంగాపురం తండా నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ సతీష్ మాట్లాడుతూ నానో యూరియా వాడకం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆయన చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు అన్నారు. నేల సారాన్ని కాపాడుకోవడం, రసాయన ఎరువులను తగ్గించుకోవడం మంచిదన్నారు. నానో యూరియా పంటలకు సమయానికి అవసరమైన పోషకాలు అందిస్తుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏవో ఎం.రాధ, ఎఈఓలు, పాల్గొన్నారు.

## యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డు



*నేలకొండపల్లి,ఆగస్టు 16 ప్రభాతవార్త*


:ప్రభుత్వ విధులను సక్రమంగా నిర్వహించినందుకు గాను నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డు దక్కింది. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మంలో జరిగిన సభలో స్థానిక ఎంపీడీవో యం. యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డును, ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అందజేశారు. అలాగే, ఉత్తమ ఎస్.టి.ఓ గా నేలకొండపల్లి సబ్ ట్రెజరీ అధికారి అబ్దుల్ హాఫీజ్, ఉత్తమ ఎక్సైజ్ అధికారిగా నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ కే. జగన్నాధ రావు లకు ఉత్తమ అధికారులుగా అవార్డులు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు. నేలకొండపల్లి మండలం చెందిన ముగ్గురు అధికారులకు ఉత్తమ అవార్డులు అందడం పట్ల పలువురు అధికారులు, ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

*నేరేడుచర్లఆగస్టు16 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణం మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు. స్థానికశ్రీ కోదండ రామాలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకులను అంత్యంత భక్తి శ్రద్ధలతో, సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఆలయ పూజారి బృంధావనం తేజ ఆధ్వర్యంలో పత్రేకంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణుడు విగ్రహానికి పంచామృతాలతో ప్రత్యేక అబిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్ధ ప్రసాదాలు అందజేసి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా గృహాల్లో బాలబాలికలను కృష్ణుడి వేషధారాలతో అలంకరించగా ఆకట్టుకున్నారు. దీంతో గృహాలు సందడితో నెలకొన్నాయి. స్థానిక అంజలి స్కూల్లో విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణుడి వేషధారణలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

# మున్నేరు వరద పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




- కలెక్టర్ అనుదీప్ విజ్ఞప్తి
- ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి
- ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
- మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాతవార్త :**





ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్డిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 8వ సిపిఆర్ఎంఎస్ఎన్ఈ ట్రస్ట్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశం

- పాల్గొన్న సీఎండీ బలరాం

**కొత్తగూడెం, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**




ఎన్ సిడబల్యూఏ ఉద్యోగులకు సంబంధించిన 4 ట్రస్టీ లకు సంబంధించిన సిపిఆర్ఎంఎస్ ఎన్ఈ 8వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, ఆఫీసర్లకు సంబంధించిన సిపిఆర్ఎంఎస్ఈ 6వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల, బోర్డ్ ఆఫ్ గ్రాట్యుటీ ట్రస్టీ, 9వ ఈడిసిపిఎస్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సమావేశంలో ముందుగా గత ఆర్థిక సంవత్సరం 2023-24కి సంబంధించిన ఆర్థిక లావాదేవీల సంబంధించిన ఆడిట్ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ అంశంపై సమీక్ష నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటివరకు మారిన ట్రస్టు సభ్యుల స్థానం లో కొత్త సభ్యులను ఆమోదించి అనంతరం సిపిఆర్ఎంఎస్ఎన్ఈ ట్రస్ట్ కు సంబంధించి అత్యంత కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలను తీసుకోవటం జరిగినది. ఈ సమావేశం లో గుర్తింపు సంఘం ప్రెసిడెంట్ వి.సీతారామయ్య మాట్లాడుతూ... సంస్థ చే ఆమోదించబడిన ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కేంద్రాలలో సీపీఆర్ఎంఎస్ కార్డులను కలిగి వున్న వారికి సకాలంలో వైద్యం అందించాలని కోరారు. పదవీ విరమణ పొందే ఉద్యోగులు వారి పదవీ విరమణ రోజునే సిపిఆర్ఎంఎస్ఎన్ఈ మెడికల్ కార్డు ను ఇవ్వాలని కోరటం జరిగినది. దీనికిగాను సర్క్యులర్ ను జారీచేయడం జరిగిందని తెలియజేయడం మరియు పునః పరిశీలన జరిగింది . ట్రస్ట్ ల పరీక్షలలో భాగంగా మరియొకసారి సర్క్యులర్ ను తిరిగి జారీచేయడం జరిగింది. అదే విధముగా ఉద్యోగులకు సంబందించి గ్రాట్యుటీ మరియు ఈడిసిపిఎస్ అంశంపై సమీక్ష ను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి పి) కె.వేంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి)ప్రెసిడెంట్ వి.సీతా రామయ్య, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు , సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం(ఈఈ సెల్) ఏజేఎం మురళీధర రావు, హెచ్ఓడి (ఐఈడి) బొజ్జ రవి, కంపనీ సెక్రటరీ సునీతా దేవి, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, ప్రాజెక్ట్ మేనేజర్ (ఈఆర్‌పి) హరప్రసాద్, డిజిఎం ఐటి యం. శ్రీనివాస రావు, డివై.సిఎంఓ సునీల, డివై.పిఎం కే.శివ కుమార్, డివై.ఎఫ్ఎం ఈ.రమేశ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రామా రావు మరియు ఇతర అధికారులు మరియు సిపిఆర్ఎంఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

- కృష్ణాష్టమి సందర్భంగా క్విజ్, వేషధారణ పోటీలు...



**సత్తుపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త :**

శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా సత్తుపల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జవహర్ నగర్ లోని రుక్మిణీ సత్యభామా సమేత కృష్ణాలయంలో శనివారం విద్యార్థులకు క్విజ్,శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించారు. శ్రీకృష్ణుని జీవిత చరిత్రపై జరిగిన క్విజ్ లో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను టాలెంట్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం, జిల్లా పరిషత్ ఎన్టీఆర్ నగర్ ఉన్నత పాఠశాల లు విద్యార్థులు గెలుచుకున్నారు.శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులు విలాసకవి నిహిర,జి.జోవిత,బి.భవిష్య లకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేశారు.విజేతలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బహుమతులు అందచేశారు. విశ్వశాంతి విద్యాలయం విద్యార్థుల కోలాట ప్రదర్శన ఆహూతులను అలరించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుళ్ళ నరసింహారావు, తోట సుజలరాణి, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు,ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.